RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

**PRAJABALAM** Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ 17 అక్టోబర్ 2026 శనివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:120



ప్రజాబలం

17 అక్టోంబర్ 2026 శనివారం

# గిగ్ వర్కలుగా మారుతున్న యూత్..

ప్రతి సంవత్సరం కొన్ని లక్షలు మంది డ్రిగీ పట్టాలతో బయటికొస్తున్నారు. ఇందులో కొందరు మాత్రమే మంచి ఉద్యోగాలు సాదించి ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారు. కానీ ఇలా డిగ్రీ పట్టా చేతితో పట్టుకొని.. సరైన ఉద్యోగ అవకాశాలు దొరక్కా.. ఎంతో మంది పార్ట్‌టైం జాబ్‌గా ఫుడ్ డెలివరీ జాబ్స్‌కు పరిమితమవుతున్నారు. ఇలాంటి వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతూనే ఉంది.. మరీ ఇది వారి జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది. కళాశాల నుంచి డిగ్రీ పట్టాతో ప్రతి ఏడాది కొన్ని లక్షల మంది యువత బయటకు వస్తున్నారు. ఇలా బయటకొచ్చిన ఓ గ్రాడ్యుయేట్ ఓ సాధారణ రెజ్యూమెతో ఉద్యోగాల కోసం వెతుక్కుంటూ.. సరైన జాబ్ దొకకా తర్వాతి అడుగు ఎటు వేయాలో తెలియని అయోమయంలో పడిపోతుననారు. చివరికి అద్దె బైక్‌పై ఫుడ్ డెలివరీ చేస్తూ, రోజూవారీ ఖర్చులు వెళ్లదీసుకుంటూ, ఎప్పటికైనా తాను చదివిన చదువుకు తగిన ఉద్యోగం లభిస్తుందనే ఆశతో ఎదురుచూస్తూ జీవితాన్ని గడిపేస్తున్నారు. మన దేశంలో ఏటా లక్షలాది మంది యువతీ, యువకులు ఎదుర్కొంటున్న ఈ చదువు పూర్తి కావడానికి ? సరైన ఉపాధి దొరకడానికి మధ్య ఉండే ఖాళీ వ్యవస్థలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ పరివర్తన కాలాన్ని అనుకోకుండా వదిలేయకుండా, ఒక పద్ధతి ప్రకారం డిజైన్ చేశారు. ముఖ్యంగా జర్మనీలో అమలవుతున్న డ్యూయల్ అప్రెంటిస్‌షిప్ విధానం ప్రపంచానికే రోల్ మోడల్‌గా నిలుస్తోంది. అక్కడ విద్యార్థులు సగం సమయం తరగతి గదిలో, మిగిలిన సగం వాస్తవ పని ప్రదేశంలో గడుపుతూ వేతనం పొందుతారు. సుమారు 8.3 కోట్ల జనాభా ఉన్న జర్మనీలో దాదాపు 13 లక్షల మంది అప్రెంటిస్‌లుగా ఉన్నారు. అంటే వారి మొత్తం జనాభాలో వీరు 1.5 శాతానికి పైగా ఉంటారు. భారత్‌లోనూ దీనికి సమానంగా నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్ ఉంది. కానీ ఇక్కడి గణాంకాలు ఇందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. 140 కోట్లకు పైగా జనాభా ఉన్న మన దేశంలో, 2024?25 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకం కింద నమోదైన అప్రెంటిస్‌ల సంఖ్య కేవలం 9.85 లక్షలు మాత్రమే. అంటే జనాభా నిష్పత్తి ప్రకారం చూస్తే జర్మనీ కంటే ఇది దాదాపు 20 రెట్లు తక్కువ. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. అవకాశాలు లేకపోవడం సమస్య కాదు. అధికారిక నివేదికల ప్రకారం, దేశవ్యాప్తంగా అప్రెంటిస్‌షిప్ పథకం కింద ఏకంగా 70 లక్షలకు పైగా ఖాళీలు భర్తీ కాకుండా మిగిలిపోయాయి. సమస్య ఖాళీల కొరత కాదు, యువత వీటి కోసం దరఖాస్తు చేయకపోవడమే. 2022లో 42.8 లక్షలుగా ఉన్న దరఖాస్తులు, 2025 నాటికి ఏకంగా 4 లక్షలకు పడిపోవడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. చదువు నుంచి కెరీర్‌కు వారధిగా నిలవాల్సిన లక్షలాది పోస్టులను నిరుద్యోగ యువత ఎందుకు ఎంచుకోవడం లేదు? అనే విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే.. దీని వెనుక బలమైన ఆర్థిక కారణాలు కనిపిస్తున్నాయి. అప్రెంటిస్‌షిప్‌లలో సాధారణంగా నెలకు రూ.10,000 నుంచి రూ.15,000 వరకు మాత్రమే స్టైపెండ్ ఇస్తారు. దీనికోసం వేరే నగరాలకు వెళ్లి అక్కడే ఉండాలి.. పైగా ట్రైనింగ్ తర్వాత ఉద్యోగం వస్తుందన్న గ్యారెంటీ ఉండదు. దీంతో చాలా మంది దీనివైపు మొగ్గుచూపట్లేదని నివేదికలు చెబుతున్నారు. అదే సమయంలో దీనికి భిన్నంగా ఫుడ్ డెలివరీ, క్యాబ్ డ్రైవింగ్, రిటైల్ స్టోర్లలో పని వంటి గిగ్ ఉద్యోగాలు వెంటనే డబ్బును అందిస్తున్నాయి. సొంత ఊరిలోనే ఉంటూ పనిచేసుకునే వెసులుబాటు ఉండటం, దీర్ఘకాలిక ఒప్పందాలు లేకపోవడంతో కుటుంబ అవసరాలు తీర్చుకోవాల్సిన యువత అప్రెంటిస్‌షిప్ కంటే గిగ్ పనులకే మొగ్గు చూపుతున్నారు. గిగ్ వర్క్ తాత్కాలిక ఆదాయానికి, ఉపాధికి మంచి మాధ్యమమే అయినప్పటికీ.. ఇది భవిష్యత్తులో అధిక వేతనాలు, స్థిరమైన కెరీర్‌ను ఇచ్చే సర్టిఫైడ్ నైపుణ్యాలను అందించలేదు. అదే క్రమబద్ధమైన అప్రెంటిస్‌షిప్ అయితే తరగతి గది పాఠాలను పరిశ్రమ అవసరాలకు అనుసంధానించే నైపుణ్యాన్ని ఇస్తుంది. కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో శిక్షణ ద్వారా కెరీర్‌ను నిర్మించుకోవడం కంటే, చేతికి వెంటనే డబ్బు తెచ్చిపెట్టే తాత్కాలిక పనుల వైపే భారతీయ యువత అడుగులు వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. యువత తీసుకుంటున్న ఈ నిర్ణయం వారి ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా సరైనదే కావొచ్చు. కానీ లక్షలాది ఖాళీలు అందుబాటులో ఉన్నా, ఒక క్రమబద్ధమైన శిక్షణా విధానాన్ని యువత ఎందుకు కాదనుకోవాల్సి వస్తుందన్నదే అసలు ప్రశ్న. వ్యవస్థాగత విధానాలు, స్టైపెండ్ స్థాయిలు, భవిష్యత్ ఉద్యోగ భద్రత వంటి అంశాలలో మార్పులు రానంత వరకు ఈ అంతరం ఇలాగే కొనసాగే ప్రమాదం ఉంది.

# బతుకమ్మ పండుగ వేళ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ

**రూ.5.45 కోట్ల నిధులతో 109 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం**
**పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక**
**వచ్చే ఏడాది సొంతింట్లో బతుకమ్మ సంబరాలు**
**ఇందిరమ్మ ఇండ్లతో పేదల జీవితాల్లో అభివృద్ధి వెలుగులు**
**ప్రకృతి మార్పులతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు**
**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క**





**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 16 గోవిందరావుపేట్**శుక్రవారం గోవిందరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావుతో కలిసి మండల పరిధిలోని 13 గ్రామాలకు చెందిన 109 మంది లబ్ధిదారులకు ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.5.45 కోట్ల నిధులతో నిర్మించనున్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ సొంత నివాసం లేక ఇబ్బందులు పడుతున్న పేదలను గుర్తించి, వారి సొంతింటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ములుగు నియోజకవర్గంలో మొదటి విడతలో సుమారు ఐదు వేల ఇండ్లను మంజూరు చేశామని, రెండో విడతలోనూ అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుత విడతలో ఇండ్లు రాని అర్హులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తదుపరి విడతల్లో అవకాశం కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

పేదలందరికీ సొంత నివాసం ఉండాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రాధాన్యం ఇస్తున్నారని మంత్రి అన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకొని ఇండ్ల నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. పునాది స్థాయి నిర్మాణం పూర్తయిన తర్వాత బిల్లుల చెల్లింపులు ప్రారంభమవుతాయని తెలిపారు. మహిళా సంఘాల్లో సభ్యులుగా ఉన్న లబ్ధిదారులకు ప్రారంభ నిర్మాణ ఖర్చుల కోసం సంఘాల ద్వారా రూ.లక్ష రుణం పొందే అవకాశం ఉందని వివరించారు.

ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను స్థానికంగా అందుబాటులో ఉంచేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. లబ్ధిదారుల వివరాలను ధ్రువీకరించి, నిబంధనల ప్రకారం ఇసుక అందించేలా జిల్లా కలెక్టర్, అటవీ శాఖ అధికారులు, తహసీల్దార్ చర్యలు చేపట్టాలని కోరారు. సర్పంచులు లబ్ధిదారులకు అండగా నిలిచి, ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా దగ్గరుండి సహకరించాలని సూచించారు.

కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు స్వీకరించామని, వాటికి సంబంధించిన క్షేత్రస్థాయి పరిశీలనను పూర్తి చేసి తదుపరి చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు. గృహాలకు ఉచిత విద్యుత్, రేషన్ బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలతో ప్రజా ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.

ఉపాధి హామీ పథకం కింద వంద రోజుల పనులను పెద్ద ఎత్తున కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. పని పరిమాణాన్ని బట్టి రోజుకు సుమారు రూ.310 వరకు కూలి పొందే అవకాశం ఉందన్నారు. పండుగ అనంతరం గ్రామాల్లో ఉపాధి పనులు విస్తృతంగా చేపట్టేలా సర్పంచులు చొరవ చూపాలని కోరారు. ఈ పనులతో కూలీలకు ఆదాయం సమకూరడంతో పాటు గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు లభిస్తుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రకృతి మార్పుల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఇటువంటి పరిస్థితుల్లో అధికారులు ప్రజలకు అండగా నిలవాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పూల పండుగొచ్చె.. కలెక్టరేట్ మురిసె!

**రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో పూలవనంగా మారిన కార్యాలయ ప్రాంగణం.**
**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ.**
**మహిళలు శాసించే స్థాయికి ఎదగాలి.**
**మంత్రి దనసరి అనసూయ సీతక్క.**







**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 16 కలెక్టరేట్**శుక్రవారం ములుగు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు అధ్యక్షతన నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు.

అనంతరం మహిళా అధికారులు, ఉద్యోగులతో కలిసి మంత్రి బతుకమ్మ ఆడి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏ స్థాయిలో ఉన్నా మన పూర్వీకుల నుంచి వచ్చిన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగకు ఎంతో విశిష్టత ఉందన్నారు. పసుపుతో గౌరమ్మను రూపొందించి పూజించడం వంటి ఆచారాల్లో సంప్రదాయంతో పాటు శాస్త్రీయ దృక్పథం కూడా మిళితమై ఉందని పేర్కొన్నారు.

బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ సంప్రదాయబద్ధంగా ఆడాలని సూచించారు. అందరూ కలిసి ఆడిపాడటం వల్ల ఆనందం, పరస్పర ఆత్మీయత పెరుగుతాయన్నారు.

మహిళలు యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన, ఆశయమని మంత్రి పేర్కొన్నారు. ఆ లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున మహిళా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థికంగా, సామాజికంగా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

ఉద్యోగులు తమ కుటుంబాలతో సంతోషంగా ఉంటూ, విధి నిర్వహణలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కష్టపడి పనిచేసి సాధించిన ఫలితం ఎంతో సంతృప్తిని, ఆనందాన్ని ఇస్తుందన్నారు. ప్రజల ముఖాల్లో సంతోషం నింపేలా అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పే బతుకమ్మ పండుగ ప్రతి ఒక్కరిలో ఆనందాన్ని, ఐక్యతను నింపుతుందని అన్నారు. తాను మహారాష్ట్రకు చెందినప్పటికీ తెలంగాణకు వచ్చిన తర్వాత ఇక్కడి బతుకమ్మ, దసరా వేడుకల విశిష్టతను తెలుసుకున్నానని తెలిపారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, మహిళలంతా కలిసి పాటలు పాడుతూ ఆడిపాడే దృశ్యం ఎంతో ఆకట్టుకుంటుందన్నారు. మహిళా అధికారులు, ఉద్యోగులు ఉత్సాహంగా ఈ సంబరాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. మంత్రి సూచించిన విధంగా మరింత అంకితభావంతో పనిచేసి ప్రజలకు సేవలందిద్దామని పిలుపునిచ్చారు. అందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో కార్యాలయ ప్రాంగణం పూలవనంగా మారింది. మహిళా ఉద్యోగులు బతుకమ్మ పాటలతో లయబద్ధంగా అడుగులు వేస్తూ ఉత్సాహంగా ఆడిపాడారు. మంత్రి సీతక్క వారితో కలిసి బతుకమ్మ ఆడటంతో సంబరాల్లో మరింత ఉత్సాహం నెలకొంది.

అనంతరం ములుగు మండలానికి చెందిన 25 మంది, మల్లంపల్లి మండలానికి చెందిన ఏడుగురు కలిపి మొత్తం 32 మంది లబ్ధిదారులకు ముప్పై రెండు లక్షల మూడు వేల ఏడు వందల పన్నెండు రూపాయల విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి సీతక్క పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ములుగు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఆసియా షాహిన్, రాష్ట్ర పంచాయతీ రాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు, మహిళా అధికారులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 17 అక్టోబర్ 2026 శనివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:120

## హైదరాబాద్‌లో హ్యుందాయ్ కార్ల తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయండి

**సంస్థ యాజమాన్యానికి సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు**
**జహీరాబాద్‌లో రూ.8,528 కోట్లతో గ్లోబల్ ఆర్‌అండ్‌డీ కేంద్రం.. త్వరలోనే భూమిపూజకు సిద్ధం.. పెండింగ్ అనుమతులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**
**తెలంగాణలో తయారీ రంగానికి అన్ని విధాలా సహకరిస్తాం: సీఎం**

హైదరాబాద్, అక్టోబర్ 16: తెలంగాణను కార్ల తయారీకి అనువైన ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో హ్యుందాయ్ కార్ల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని ఆ సంస్థ యాజమాన్యాన్ని కోరారు. రాష్ట్రంలో తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. జహీరాబాద్‌లో ఏర్పాటు చేయనున్న హ్యుందాయ్ గ్లోబల్ ఆర్‌అండ్‌డీ కేంద్రానికి సంబంధించిన పెండింగ్ అనుమతులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం బోధి పెవిలియన్‌లో హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ (HMIE) మేనేజింగ్ డైరెక్టర్ చాంగ్యాన్ చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న



అవకాశాలు, జహీరాబాద్‌లో ప్రతిపాదిత ప్రాజెక్టు పురోగతిపై చర్చించారు.

మిగతా 4 లో

## రాహుల్ తాటాకు చప్పుళ్లకు భయపడం
## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**కేంద్ర ప్రభుత్వాన్ని కూల్చేందుకు విపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆరోపణ**
**పది నెలల్లో మోదీ సర్కార్ పడిపోతుందని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శ**
**2029 వరకు మోదీ ప్రధానిగా ఉండాలని ప్రజలు తీర్పు ఇచ్చారని వ్యాఖ్య**

కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలను ఆయన "తాటాకు చప్పుళ్లు"గా అభివర్ణించారు. ప్రజాతీర్పును గౌరవించకుండా, దేశంలో అరాచకాన్ని సృష్టించి ప్రభుత్వాన్ని కూలదోయాలని విపక్షాలు పగటి కలలు కంటున్నాయని ఆయన ధ్వజమెత్తారు.
హైదరాబాద్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను ప్రతిపక్షాలు దుర్వినియోగం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. "పది నెలల్లో మోదీ ప్రభుత్వం కూలిపోతుంది" అంటూ కొన్ని పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన ఆయన, ఇది ప్రజాతీర్పును అవమానించడమేనని పేర్కొన్నారు.
"ప్రధానిగా నరేంద్ర మోదీ 2029 వరకు కొనసాగాలని ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారు. అయితే, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి దేశాల్లో ప్రభుత్వాలను మార్చినట్లుగా ఇక్కడ కూడా చేయాలని ప్రతిపక్షాలు దింపుడుకల్లం ఆశలతో ఉన్నాయి. వారి ఆశలు ఎప్పటికీ నెరవేరవు" అని కిషన్‌రెడ్డి విమర్శించారు. ప్రపంచ దేశాలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నప్పటికీ, ప్రధాని మోదీ



నాయకత్వంలో భారతదేశం స్థిరంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వ పనితీరును చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. రాహుల్ గాంధీ చేసే తాటాకు చప్పుళ్లకు మోదీ ప్రభుత్వం భయపడదని, తమ ప్రభుత్వం అత్యంత స్థిరంగా ఉందని, పూర్తికాలం కొనసాగుతుందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

## మూడు నెలల్లో రోహిత్ వేముల తెలంగాణ బిల్లు ముసాయిదా సిద్ధం చేయాలి

**అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు**

**- విద్యార్థుల హక్కుల పరిరక్షణే ప్రధాన లక్ష్యం**
**- షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు**
**- న్యాయ, విద్యా, హోంశాఖలు, యూజీసీ భాగస్వామ్యంతో కసరత్తు**
**సచివాలయంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన క్యాబినెట్ సబ్ కమిటి సమావేశం**
**సమావేశానికి హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్.**

విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యా సంస్థల్లో విద్యార్థుల హక్కులను పరిరక్షిస్తూ, కులం, సామాజిక నేపథ్యం ఆధారంగా వివక్షకు తావులేకుండా సమగ్ర చట్టాన్ని రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ప్రతిపాదిత 'రోహిత్ వేముల తెలంగాణ బిల్లు'కు సంబంధించిన ప్రాథమిక ముసాయిదాను మూడు నెలల్లోగా సిద్ధం చేసి సీనియర్ సివిల్ సర్వెంట్ల కమిటీ (సీఎస్‌సీ)కి సమర్పించాలని స్పష్టం చేశారు. కమిటీ ఏర్పాటు నుంచి వివిధ భాగస్వామ్య పక్షాలతో సంప్రదింపుల వరకు ప్రతి దశను నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయాలని, ఎలాంటి జాప్యానికి తావివ్వరాదని సూచించారు.

మిగతా 4 లో



## బంగ్లాదేశ్ తరహాలో పాలన మార్పునకు కాంగ్రెస్ కుట్ర..
## రాహుల్‌పై రాజ్‌నాథ్ సంచలన ఆరోపణలు

**ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీని ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు**

బంగ్లాదేశ్‌లో జరిగిన తరహాలో భారత్‌లోనూ పాలన మార్పునకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్నామనే పేరుతో దేశంలో అరాచకాన్ని సృష్టించేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారని, రాజ్యాంగ సంస్థలను దెబ్బతీయడమే వారి లక్ష్యమని విమర్శించారు. శుక్రవారం ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్, రాహుల్ గాంధీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.
దేశంలో ఇటీవలి పరిణామాలు అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయని రాజ్‌నాథ్ అన్నారు. యువత శక్తిని దేశ అభివృద్ధికి వినియోగించకుండా, రాజకీయ అస్థిరత సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బంగ్లాదేశ్ తరహాలో పాలన మార్పు తీసుకురావాలని కాంగ్రెస్ నేతలు బహిరంగంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. వారి వ్యాఖ్యలను బట్టి



ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరచడమే ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోందన్నారు.

మిగతా 4 లో

## ఢిల్లీలో తిరంగా యాత్ర.. నేహా బోరా కూడా అరెస్ట్



దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం నాడు తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. కన్నాట్ ప్లేస్‌లోని సెంట్రల్ పార్క్‌లో 'తిరంగా యాత్ర' పేరుతో నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన అరెస్ట్ అయిన కొద్ది నిమిషాలకే, ఈ నిరసనలో పాల్గొనేందుకు వెళుతున్న ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఐసా) జాతీయ అధ్యక్షురాలు నేహా బోరాను, ఇతర వామపక్ష కార్యకర్తలను మండి హౌస్ వద్ద పోలీసులు నిర్బంధించారు.
సీజేపీ సహ కన్వీనర్లు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాల అరెస్ట్‌కు నిరసనగా అభిజీత్ దీప్కే ఈ 'తిరంగా అసెంబ్లీ'కి పిలుపునిచ్చారు. కన్నాట్ ప్లేస్ వద్దకు చేరుకుని జాతీయ జెండాను ఎగరేయాలని ఆయన ప్రజలను కోరారు. అయితే, ఈ కార్యక్రమానికి న్యూఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్ (చీణవీజ) అనుమతి లేదని, ఆ ప్రాంతంలో ఇప్పటికే నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నాయని తెలుపుతూ ఢిల్లీ పోలీసులు శుక్రవారం ఉదయం దీప్కేకు రెండు నోటీసులు జారీ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ అరెస్టులపై సీజేపీ అధికార ప్రతినిధి మెహర్ పస్రీచా స్పందిస్తూ, "జాతీయ జెండాను ఎక్కడ ఎగరేయాలో నిర్ణయించుకునే హక్కు మాకుంది. దానిపై ఎవరూ ఆంక్షలు విధించకూడదు. కేవలం జెండాను ప్రదర్శించినందుకే మా ఇద్దరు సహచరులను జంతర్ మంతర్ వద్ద అరెస్ట్ చేసి జైలుకు పంపారు. అయినప్పటికీ మేము వెనక్కి తగ్గబోం" అని అన్నారు. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 ప్రకారం సెంట్రల్ పార్క్ వద్ద నిషేధాజ్ఞలు ఉన్నాయని పోలీసులు జారీ చేసిన నోటీసులో పేర్కొన్నారు. అంతేకాకుండా, గతంలో విమానాశ్రయం వద్ద అదుపులోకి తీసుకున్నప్పుడు, ఏడాది పాటు ఎలాంటి ప్రజా అశాంతికి కారణం కాబోమని దీప్కే, ఆయన సహచరులు కోర్టు ఎదుట హామీ పత్రం (బాండ్ డౌన్) ఇచ్చారని, ఆ విషయాన్ని కూడా పోలీసులు తమ నోటీసులో గుర్తుచేశారు.

## కాంగ్రెస్ చేతగానితనం వల్ల వచ్చిన కరవు..

**1,000 టీఎంసీల నీళ్లను వృథాగా దిగువకు వదిలారు: కేటీఆర్**



తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న నీటి ఎద్దడికి ప్రకృతి కారణం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో కనిపిస్తున్నది కాలం తెచ్చిన కరవు కాదని, కాంగ్రెస్ సర్కారు తెచ్చిన 'చేతకాని కరవు' అని విమర్శించారు. పంపులు ఆన్ చేయకుండా, రిజర్వాయర్లను నింపకుండా నీటిని వృథాగా దిగువకు వదిలేశారని మండిపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

వార్తా 4 లో

## ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు



వార్తా 4 లో

## రబీ సాగుపై నీలినీడలు..!

వార్తా 4 లో

# హైదరాబాద్‌లో హ్యుందాయ్ కార్ల తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయండి

మొదటి పేజీ తరువాయి

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లోని నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మ్యానుఫాక్చరింగ్ జోన్ (NIMZ)లో రూ.8,528 కోట్ల పెట్టుబడితో హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ ఇంటిగ్రేటెడ్ గ్లోబల్ ఆర్అండ్‌డీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. 678 ఎకరాల్లో విడతలవారీగా అభివృద్ధి చేయనున్న ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తం 4,276 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.

ప్రాజెక్టు పురోగతిని హ్యుందాయ్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. రాబోయే కొద్ది నెలల్లోనే ఆర్ అండ్ డీ కేంద్రం నిర్మాణానికి భూమిపూజ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రాజెక్టు పనులు వేగంగా ముందుకు సాగేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి... అవసరమైన అనుమతుల ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

హ్యుందాయ్ సంస్థకు హైదరాబాద్‌తో రెండు దశాబ్దాల అనుబంధం ఉంది. హైటెక్ సిటీలోని కేంద్రం అధునాతన వాహన ఇంజినీరింగ్‌కు మద్దతునిస్తూ కీలక ఆర్అండ్‌డీ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఈ సామర్థ్యాలను మరింత విస్తరించేలా జహీరాబాద్‌లో గ్లోబల్ ఆర్అండ్‌డీ, మెగా టెస్టింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ కేంద్రం ద్వారా వాహనాల రూపకల్పన, పరీక్షలు, పనితీరు, ధ్రువీకరణ, నాణ్యతా ప్రమాణాల పరిశీలనతోపాటు ఇంజినీరింగ్ ప్రక్రియలను మరింత మెరుగుపరిచేందుకు అవకాశం కలగనుంది. హ్యుందాయ్ అధునాతన సాంకేతిక సామర్థ్యాలను బలోపేతం చేయడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషించనుంది.

దేశంలో తెలంగాణ భౌగోళికంగా మధ్యలో ఉందని, హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు కలిగిన నగరమని ముఖ్యమంత్రి తెలిపారు. దేశంలోని ఆరు ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలతో పోలిస్తే హైదరాబాద్ సురక్షితమైన, జీవించడానికి అనుకూలమైన కాస్మోపాలిటన్ నగరంగా గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. కార్ల తయారీ పరిశ్రమకు అవసరమైన రవాణా, మౌలిక సదుపాయాలు తెలంగాణలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. రహదారులు, రైలు మార్గాలు, విమానాశ్రయాలతోపాటు భవిష్యత్తులో ఓడరేవులకు హైస్పీడ్ కనెక్టివిటీ కల్పించే ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు.

ప్రత్యేక మొబిలిటీ క్లస్టర్ల అభివృద్ధితో వాహన తయారీ రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని చెప్పారు. పెరి-అర్బన్ రీజియన్ (PURE) వంటి ప్రణాళికల ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక విస్తరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, తయారీ రంగంలో పెట్టుబడులకు తెలంగాణ అనువైన వేదికగా నిలుస్తుందని సీఎం వివరించారు.

తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో 2024 ప్రపంచ ఆర్థిక వేదిక (WEF) సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం హ్యుందాయ్ ప్రతినిధులతో చర్చలు జరిపింది. అనంతరం 2025 జూన్‌లో హ్యుందాయ్ ఆర్అండ్‌డీ కేంద్రం ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. ప్రపంచ స్థాయి సౌకర్యాలతో భారీ శాటిలైట్ నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని సీఎం హ్యుందాయ్ ప్రతినిధి బృందానికి వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను తెలియజేస్తూ, రాబోయే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026కు హాజరుకావాలని సంస్థ యాజమాన్యాన్ని ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హైదరాబాద్‌ను అంతర్జాతీయ సాంకేతిక, అధునాతన ఇంజినీరింగ్ కేంద్రంగా మరింత బలోపేతం చేయాలన్న హ్యుందాయ్ లక్ష్యం తెలంగాణ రైజింగ్--2047 విజన్‌కు అనుగుణంగా ఉందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ చాంగ్యాన్ చో తెలిపారు. తెలంగాణ అభివృద్ధి ప్రస్థానంలో తమ సంస్థ భాగస్వామిగా కొనసాగుతుందని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు, ఎక్స్-ఆఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మూడు నెలల్లో రోహిత్ వేముల తెలంగాణ బిల్లు ముసాయిదా సిద్ధం చేయాలి

## అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు

తెలంగాణ సచివాలయంలో శుక్రవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన రోహిత్ వేముల తెలంగాణ బిల్లుపై సీనియర్ సివిల్ సర్వెంట్ల కమిటీ రెండో సమావేశం జరిగింది. ప్రతిపాదిత బిల్లు రూపకల్పనకు అనుసరించాల్సిన విధానం, కమిటీ కూర్పు, న్యాయపరమైన అంశాలు, వివిధ వర్గాలతో సంప్రదింపుల ప్రక్రియపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. విద్యార్థుల హక్కులకు సమర్థవంతమైన రక్షణ కల్పించేలా చట్టాన్ని రూపొందించేందుకు స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని ఉప ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

'రోహిత్ వేముల చట్ట రూపకల్పన ప్రక్రియకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ (ఎస్‌సీడీడీ) నాయకత్వం వహించాలని సూచించారు. అవసరమైన సంబంధిత శాఖలు, సంస్థలకు కమిటీలో ప్రాతినిధ్యం కల్పించాలని, న్యాయశాఖను భాగస్వామిగా చేర్చాలని స్పష్టం చేశారు. విద్యాశాఖ, హోంశాఖ, యూజీసీ తదితర సంస్థల భాగస్వామ్యంపై పరిశీలన జరపాలని సూచించారు. కమిటీని వీలైనంత త్వరగా ఏర్పాటు చేసి, ముసాయిదా తయారీకి అవసరమైన కార్యాచరణను తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు.

రోహిత్ వేముల తెలంగాణ బిల్లు విషయంలో సమాజంలోని వివిధ వర్గాల నుంచి సమగ్ర సంప్రదింపుల ప్రక్రియ చేపట్టాలన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, న్యాయ నిపుణులు, పౌర సమాజ సంస్థలు, విద్యా రంగ నిపుణులు, ఇతర భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరిపేందుకు ముందుగా జాబితా రూపొందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఉన్నత విద్యాసంస్థల్లో వివక్షకు సంబంధించిన అంశాలు, చట్ట అమలులో ఎదురయ్యే సవాళ్లను పరిగణనలోకి తీసుకొని ముసాయిదా సిద్ధం చేయాలని చెప్పారు. ప్రభుత్వ అధికారులతోపాటు నిపుణుల సంస్థల ప్రతినిధుల సూచనలను కూడా పరిగణనలోకి తీసుకోవచ్చని అభిప్రాయపడ్డారు.

ఈ అంశాలపై చర్చించిన అనంతరం న్యాయశాఖను కమిటీలో సభ్య శాఖగా చేర్చాలని, అయితే కమిటీకి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ నాయకత్వం వహించాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అవసరాన్ని బట్టి ఇతర శాఖలు, నిపుణులు, సంబంధిత సంస్థలతో సంప్రదింపులు జరపాలని సూచించారు.

రోహిత్ వేముల తెలంగాణ బిల్లుకు అవసరమైన న్యాయపరమైన, సాంకేతిక అంశాల్లో నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం సహకారం తీసుకోవాలని సమావేశంలో చర్చించారు. నిబంధనల రూపకల్పనలో సహకరించేందుకు నల్సార్ విశ్వవిద్యాలయం అంగీకరించినట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యదర్శి విజయేంద్ర బోయి ఉప ముఖ్యమంత్రికి వివరించారు. విశ్వవిద్యాలయం నైపుణ్యాన్ని వినియోగించుకుంటూ, సంబంధిత శాఖలు, నిపుణుల సూచనలతో సమగ్ర ముసాయిదాను రూపొందించే దిశగా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించడం, వివక్షను నిరోధించడం, విద్యాసంస్థల్లో న్యాయబద్ధమైన వాతావరణాన్ని బలోపేతం చేయడం వంటి అంశాలకు ప్రతిపాదిత చట్టంలో ప్రాధాన్యం ఇవ్వాలని సమావేశం అభిప్రాయపడింది. చట్టంలోని నిబంధనలు ఆచరణ సాధ్యంగా ఉండటంతోపాటు, వాటి అమలుకు అవసరమైన వ్యవస్థలపై కూడా స్పష్టత ఉండాలని పేర్కొన్నారు.

మూడు నెలల్లోగా ప్రాథమిక ముసాయిదాను సీనియర్ సివిల్ సర్వెంట్ల కమిటీకి సమర్పించి, తదుపరి పరిశీలనకు వీలుగా ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. నిర్ణీత గడువులో కసరత్తు పూర్తయ్యేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, విద్యార్థుల హక్కుల పరిరక్షణకు ఉపయోగపడే సమగ్ర చట్టం రూపకల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్పెషల్ చీఫ్ సెక్రెటరి సవ్యసాచి ఘోష్, సీనియర్ ఐపీఎస్ అధికారి దేవేంద్ర సింగ్ చౌహాన్, ఐఏఎస్ అధికారులు యోగితా రాణా, విజయేంద్ర బోయి, , న్యాయవాది దిశా వడేకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ చేతగానితనం వల్ల వచ్చిన కరవు..

## 1,000 టీఎంసీల నీళ్లను వృథాగా దిగువకు వదిలారు: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

1,000 టీఎంసీల నీరు వృథా చేశారంటూ.. ఈ ఏడాది జూన్ 1 నుంచి ఇప్పటివరకు 750 టీఎంసీలకు పైగా గోదావరి నీటిని, 250 టీఎంసీల కృష్ణా జలాలను సముద్రంలోకి, దిగువ ప్రాంతాలకు వదిలేశారని కేటీఆర్ పేర్కొన్నారు. కన్నెపల్లి, దేవాదుల పంపులను సక్రమంగా నిర్వహించి వినియోగించుకుని ఉంటే గోదావరి పరివాహక ప్రాంతంలోని రిజర్వాయర్లు, చెరువులు నిండేవని అన్నారు. కానీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

కృష్ణా జలాలను వినియోగించుకునేందుకు వీలున్న పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాల పంపులను ఆన్ చేయకుండా నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. ప్రాజెక్టుల ద్వారా నీటిని ఎత్తిపోసి నిల్వ చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు.

ఎల్‌నినో హెచ్చరికలున్నా ముందస్తు చర్యలు లేవు

ఎల్‌నినో ప్రభావం ఉండవచ్చని మార్చి నుంచే వాతావరణ నిపుణులు హెచ్చరించినా కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు రూపొందించలేదని కేటీఆర్ ఆరోపించారు. నీటి లభ్యతపై ముందుగానే అంచనాలు వేసి, సాగు, తాగునీటి అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాల్సిందని అన్నారు.

మరోవైపు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను తరలించుకెళ్లిందని కేటీఆర్ పేర్కొన్నారు. పోతిరెడ్డిపాడు, వెలిగొండ సొరంగం ద్వారా కృష్ణా జలాలను వినియోగించుకుందని, కుప్పం ప్రాంతానికి కూడా నీటిని అందించిందని అన్నారు. తెలంగాణకు దక్కాల్సిన నీటి వాటాను కాపాడుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

రాష్ట్రంలో నీటి ఎద్దడి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రాజెక్టుల నిర్వహణ, నీటి నిల్వలు, సాగు, తాగునీటి అవసరాలపై ప్రభుత్వం తక్షణమే దృష్టి పెట్టాలని కేటీఆర్ వ్యాఖ్యల సారాంశం. అయితే, నీటి విడుదలకు సంబంధించిన గణాంకాలు, ప్రభుత్వ నిర్లక్ష్యంపై చేసిన ఆరోపణలు కేటీఆర్ వెల్లడించినవే.

# బంగ్లాదేశ్ తరహాలో పాలన మార్పునకు కాంగ్రెస్ కుట్ర..

## రాహుల్‌పై రాజ్‌నాథ్ సంచలన ఆరోపణలు

మొదటి పేజీ తరువాయి

అధికారం కోసమే అరాచకమా?

ఎన్నికల సంఘం, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్నామని కాంగ్రెస్ చెబుతున్నా.. అసలు లక్ష్యం అధికారం చేజిక్కించుకోవడమేనని రాజ్‌నాథ్ ఆరోపించారు. 'పాలన మార్పు' వంటి పదాలను ఉపయోగించడం వెనుక ఉద్దేశం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రాజకీయ స్వార్థం కోసం దేశ ప్రయోజనాలను పక్కనపెడితే ప్రజాస్వామ్య చర్చలు వాస్తవాల ఆధారంగా కాకుండా మొండివైఖరి, దుష్ప్రచారానికి వేదికగా మారతాయని వ్యాఖ్యానించారు.

ప్రజాస్వామ్యం పేరుతో అరాచకాన్ని సృష్టించడానికి, రాజ్యాంగ సంస్థలపై దాడులకు, దేశాభివృద్ధికి ఆటంకం కలిగించడానికి ఎవరికీ హక్కు లేదని రాహుల్ గాంధీని ఉద్దేశించి అన్నారు. చట్టాలను గౌరవిస్తూ శాంతిభద్రతలను కాపాడుకోవాలని, రాజకీయ ప్రయోజనాల కోసం రాజ్యాంగ వ్యవస్థలను దెబ్బతీయకూడదని సూచించారు. ప్రజల తీర్పును గౌరవించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్నామనే పేరుతో రాజకీయ గందరగోళం సృష్టించడం మానుకోవాలని రాహుల్‌కు హితవు పలికారు.

ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని గుర్తుచేస్తూ..

కాంగ్రెస్ గతంలోనూ ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను దెబ్బతీసిందని రాజ్‌నాథ్ విమర్శించారు. 1975లో ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ, 1984లో సిక్కులపై జరిగిన హింస, 1990లో కరసేవకుల హత్యలకు సంబంధించిన పరిణామాలను ప్రస్తావించారు. నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ వైఖరిలో మార్పు లేదని ఆరోపించారు.

"1975లో ఇందిరాగాంధీ ప్రజాస్వామ్యాన్ని జైల్లో పెట్టారు. ఇప్పుడు రాహుల్ గాంధీ జేబులో రాజ్యాంగాన్ని పెట్టుకుని అరాచకం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు" అని రాజ్‌నాథ్ వ్యాఖ్యానించారు.

ఎన్నికల సంఘాన్ని కాంగ్రెస్ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుందని కూడా ఆయన ఆరోపించారు. 1993లో ఎన్నికల కమిషనర్ల నియామకం, అప్పటి ప్రధాన ఎన్నికల కమిషనర్ టీఎన్ శేషన్.. ఎన్నికల కమిషనర్ నవీన్ చావ్లాపై చేసిన ఆరోపణలను ప్రస్తావించారు. చావ్లా కాంగ్రెస్ నేతలకు ఎన్నికల సంఘానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని చేరవేశారని శేషన్ ఆరోపించినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆయనను తొలగించకుండా కాపాడటమే కాకుండా, తర్వాత ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా నియమించిందని రాజ్‌నాథ్ విమర్శించారు.

# ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

**విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న సీఎం చంద్రబాబు దంపతులు**

**ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు, సారె సమర్పణ**

**ముఖ్యమంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అధికారులు**

**దర్శనానంతరం పండితుల వేదాశీర్వచనం**

**దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి శుక్రవారం విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు, సారెను వారు సమర్పించారు.

ఇంద్రకీలాద్రికి చేరుకున్న ముఖ్యమంత్రి దంపతులకు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, ఆలయ కార్యనిర్వహణాధికారి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో వారిని అమ్మవారి దర్శనానికి తీసుకువెళ్లారు. గర్భాలయంలో చంద్రబాబు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి పట్టువస్త్రాలను, ఆయన అర్ధాంగి సారెను అమ్మవారికి సమర్పించారు.

దర్శనం ముగిసిన అనంతరం, ఆలయ పండితులు ముఖ్యమంత్రి దంపతులకు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం వారికి అమ్మవారి తీర్థప్రసాదాలను, జ్ఞాపికను అందజేశారు. దసరా నవరాత్రుల సందర్భంగా ముఖ్యమంత్రి స్వయంగా అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయతీగా వస్తోంది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కాక్రోచ్‌లకు దేశం బయట నుంచి ఫుల్ సపోర్ట్

ఢిల్లీ, అక్టోబరు 16 (న్యూస్ పల్స్ దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున రాజ్యాంగ సంస్థలను లక్ష్యంగా చేసుకుని గందరగోళం సృష్టిస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ వెనుక అంతర్జాతీయ శక్తులు పనిచేస్తున్నాయన్న అనుమానాలకు రోజు రోజుకూ బలమైన సాక్ష్యాలు లభిస్తున్నాయి. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంకలలో అల్లర్ల ద్వారా ప్రభుత్వాలను కూల్చివేసి అరాచకం సృష్టించిన కలర్ రివల్యూషన్ మోడల్‌ను ఇప్పుడు భారతదేశం లోనూ ప్రయోగించేందుకు అంతర్జాతీయ స్థాయిలో పెద్ద కుట్ర జరుగుతోందన్న వాదనలు తెరపైకి వస్తున్నాయి. విచిత్రమే మిటంటే.. భారత్‌లో కాక్రోచ్ పార్టీ నిర్వహించే నిరసనలకు క్షేత్రస్థాయిలో సామాన్య ప్రజల నుంచి కనీస స్పందన గానీ, స్వచ్ఛంద మద్దతు గానీ లభించడం లేదు కానీ విదేశీ గడ్డల నుంచి, విదేశీ లాబీయిస్టుల నుంచి మాత్రం వీరికి అనూ హ్యంగా వెల్లువలా సమర్థన లభిస్తుండటం యావత్ దేశాన్ని విస్మయానికి గురిచేస్తోంది.ప్రతీసారీ భారత్‌కు వ్యతిరేకంగా స్వరం వినిపించే భారత సంతతికి చెందిన అమెరికన్ డెమో క్రాట్ నాయకురాలు ప్రమీలా జయపాల్ వంటి విదేశీ రాజకీయ ప్రముఖుల నుంచి మొదలుకొని, భారత చట్టాల ఉల్లంఘనలతో గతంలోనే దేశం నుంచి బహిష్కరణకు గురైన వివాదాస్పద ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ వరకు అందరూ కాక్రోచ్ మూకకు బాహాటంగా వకాల్తా పుచ్చుకుం టున్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు విధించిన ఆంక్షలను మానవ హక్కుల ఉల్లంఘన గా చిత్రీకరిస్తూ ఆమ్నెస్టీ అంత ర్జాతీయ వేదికలపై ప్రకటనలు గుప్పించడం, అరెస్టయిన కాక్రోచ్ నాయకులను బేషరతుగా విడుదల చేయాలంటూ డిమాండ్లు చేయడం చూస్తుంటే.. వీరంతా ఒకే విదేశీ స్క్రిప్ట్‌ను పాటిస్తున్నారన్నది తేటతెల్లమవుతోంది.ఇదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను వ్యతిరేకించే కొందరు బడా సంపన్నులు, అంతర్జాతీయ డోనర్లు కాక్రోచ్ పార్టీకి, దాని నేత అభిజీత్ దిప్కేకు భారీగా విదేశీ నిధులు సమకూరుస్తున్నారంటూ ప్రముఖ అమెరికన్ గాయని మేరీ మిల్బెన్ ఇటీవల చేసిన ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో భారతదేశం ఆర్థికంగా, వ్యూహాత్మకంగా ప్రపంచ అగ్రరాజ్యాల సరసన నిలబడటాన్ని జీర్ణించుకోలేని కొన్ని విదేశీ శక్తులు.. విదేశాల్లో చదువుకున్న వ్యక్తులను పావులుగా వాడుకుంటూ స్థానికంగా గొడవలు రగిల్చేం దుకు నిధులు కుమ్మరిస్తున్నారని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు.సొంత దేశంలో ప్రజలు తిరస్కరించినప్పటికీ.. అమెరికా నేతలు, విదేశీ మీడియా, నిషేధిత స్వచ్ఛంద సంస్థలు పదేపదే వీరికి అంతర్జాతీయ కవరేజీ ఇస్తుండటం టూల్‌కిట్ రాజకీయాలను స్పష్టంగా రుజువు చేస్తోందన్న అభిప్రాయం వినిపిస్తోంది. బంగ్లాదేశ్, శ్రీలంక తరహాలో దేశాన్ని సంక్షోభంలోకి నెట్టేందుకు విదేశాల నుంచి అందుతున్న ఈ అదృశ్య హస్తాలపై నిఘా వర్గాలు మరింత లోతుగా దృష్టి సారించాల్సిన అవసరముందని, దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడంలో ఎలాంటి రాజీ ఉండకూడదన్న భావన ప్రజల్లో వ్యక్తమవుతోంది.

# గోదావరి-కావేరి అనుసంధానం సాధ్యమేనా?

విజయవాడ అక్టోబరు 15 ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే అధినేత జోసెఫ్ విజయ్‌ల మధ్య జరిగిన సమావేశం దక్షిణ భారత రాజకీయ, జలవనరుల వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. చారిత్రకంగా చెన్నై నగర తాగునీటి అవసరాల కోసం ఏపీ నుంచి అందించే తెలుగు గంగ నీటి సరఫరాపై ఈ భేటీలో ప్రాథమిక చర్చలు జరిగినప్పటికీ, అసలు సిసలైన కీలక అంశం మాత్రం గోదావరి-కావేరి నదుల అనుసంధానంపైనే నడిచింది. నదుల అనుసంధానంపై సుదీర్ఘకాలంగా స్పష్టమైన ప్రణాళికలతో ఉన్న చంద్రబాబుతో, తమిళనాడు సీఎంగా పగ్గాలు చేపట్టిన విజయ్ ఈ సుదూర జల కల నెరవేర్చేందుకు చేతులు కలపడం అంతర్రాష్ట్ర జల సంబంధాలలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది.కావేరి జలాల పంపిణీ విషయంలో కర్ణాటకతో తమిళనాడు దశాబ్దాలుగా వివాదాలను ఎదుర్కొంటోంది. ఈ శాశ్వత నీటి సంక్షోభానికి నాటి ప్రాజెక్టులే పరిష్కారమని భావిస్తున్న సీఎం విజయ్ ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీని స్వయంగా కలిసి ఒక ప్రతిపాదనను సమర్పించారు. స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలో యుద్ధప్రాతిపదికన గోదావరి-కావేరి అనుసంధాన ప్రాజెక్టును చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు నాయుడు కూడా జాతీయ నదుల అనుసంధానానికి మొదటి నుంచీ గట్టి మద్దతుదారుడిగా ఉండటంతో, ఇద్దరు పొరుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ డ్రీమ్ ప్రాజెక్టుపై ఒకే తాటిపైకి రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.అసలు గోదావరి-కావేరి అనుసంధానం సాధ్యమేనా అనే ప్రశ్న టెక్నికల్, లీగల్ వర్గాల్లో తలెత్తుతోంది. కేంద్ర జలసంఘం , నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ ప్రాథమిక నివేదికల ప్రకారం, సముద్రంలో వృథాగా కలుస్తున్న గోదావరి మిగులు జలాలను కృష్ణా, పెన్నా నదుల ద్వారా కావేరి నదికి మళ్లించడం సాంకేతికంగా సాధ్యమే. గోదావరి బేసిన్‌లోని ఇచ్చంపల్లి, సమ్మక్క బ్యారేజీ లేదా పోలవరం జలాశయం నుంచి దాదాపు 147 టీఎంసీల నీటిని నాగార్జునసాగర్, సోమశిల, నాగార్జునసాగర్ రైట్ కెనాల్, గ్రావిటీ, లిఫ్ట్ పద్ధతుల ద్వారా తమిళనాడులోని గ్రాండ్ ఆనకట్ట వరకు తీసుకెళ్లేలా రూ. 60,000 కోట్లకు పైగా వ్యయంతో డిజైన్లు సిద్ధం చేశారు.ఈ ప్రాజెక్టు నెరవేరితే దక్షిణ భారతదేశంలోని నాలుగు ప్రధాన రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మరియు పుదుచ్చేరిలకు అపారమైన ప్రయోజనాలు చేకూరనున్నాయి. ఏపీలోని రాయలసీమ, ప్రకాశం , నెల్లూరు జిల్లాల కరువు ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు విస్తారంగా లభిస్తాయి. అదే సమయంలో ఏటా తీవ్ర కరవును, తాగునీటి కొరతను ఎదుర్కొంటున్న తమిళనాడులోని డెల్టా జిల్లాలకు , చెన్నై నగర దాహార్తికి కావేరి అనుసంధానంతో శాశ్వత ఉపశమనం లభిస్తుంది. పంట కాలాల్లో కర్ణాటకపై ఆధారపడాల్సిన అవసరం గణనీయంగా తగ్గుతుంది. ఈ ప్రాజెక్టు ఆచరణలోకి రావడానికి ప్రధానంగా మూడు పెద్ద సవాళ్లు అడ్డుగా నిలుస్తున్నాయి. మొదటిది అంతర్రాష్ట్ర జల వివాదాలు. గోదావరిలో మిగులు జలాలు లేవని, ముందస్తుగా తమ నీటి అవసరాలను తీర్చాలని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేస్తుండగా, డిజైన్ల మార్పులపై ఏపీ తనదైన శైలిలో సూచనలు చేస్తోంది. రెండవది భారీ ఆర్థిక భారం. పదుల వేల కోట్లతో కూడుకున్న ఈ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి, కేంద్ర ప్రభుత్వమే 90 శాతం నిధులు సమకూర్చాల్సి ఉంటుంది. మూడవది అటవీ, పర్యావరణ అనుమతులు , వేల ఎకరాల భూసేకరణ అవసరం ఉంటుంది. దక్షిణ భారతదేశాన్ని సుభిక్షం చేసే ఈ చారిత్రక ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడానికి చంద్రబాబు అనుభవం, విజయ్ రాజకీయ పట్టుదల కలవడం శుభపరిణామం. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం, ఏపీ, తమిళనాడుల సంయుక్త విజ్ఞప్తుల ఆధారంగా ప్రత్యేక ఎస్పీవీని ఏర్పాటు చేసి, నిధులు కేటాయిస్తేనే ఈ బృహత్తర జల యజ్ఞం కాగితాల నుంచి క్షేత్రస్థాయిలోకి దిగుతుంది. రెండు రాష్ట్రాల సీఎంల మధ్య జరిగిన ఈ చర్చలు రాబోయే రోజుల్లో ఢిల్లీ స్థాయిలో

# ఎల్నినో దెబ్బకు భగ్గుమంటున్న మార్కెట్..

# జనం విలవిల!

హైదరాబాద్ అక్టోబరు 16 బతుకమ్మ, దసరా పండుగల వేళ నిత్యావసరాల ధరలు హడలెత్తిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వ్యాపించిన తీవ్ర ఎల్నినో ప్రభావం వల్ల వర్షాలు సరిగా పడక జలాశయాలు అడుగంటిపోవడంతో వరి, పప్పుధాన్యాల దిగుబడితో పాటు కూరగాయల ఉత్పత్తి దారుణంగా పడిపోయింది. ఈ పరిణామం మార్కెట్లో తీవ్ర కొరతకు దారితీయడంతో సరుకుల ధరలు ఆకాశాన్నంటాయి. దీనికి తోడు దసరా పండుగ ప్రయాణాల కోసం ఆర్టీసీ స్పెషల్ బస్సుల పేరిట 50 శాతం అదనపు ఛార్జీలు బాదడంతో పేద, మధ్యతరగతి కుటుంబాల నెలవారీ బడ్జెట్ తలకిందులై తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.మ్యాప్‌లు చూడండిదిగుబడి తగ్గడంతో వ్యాపారులు అడ్డగోలుగా రేట్లు పెంచేశారు. గత నెలలో హోల్సేల్‌లో కిలో రూ.65 ఉన్న హెచ్‌ఎంటీ జైశ్రీరాం బియ్యం ఏకంగా రూ.95కి చేరగా, రూ.45 ఉన్న సోనామసూరి రూ.70కి ఎగబాకింది. సెప్టెంబరులో కిలో రూ.76 ఉన్న శనగపప్పు ధర రూ.96కు, రూ.96 ఉన్న పెసరపప్పు రూ.110కి పెరిగాయి. గతంలో నెలకు నిత్యావసరాలు, కూరగాయల కోసం రూ.9,500 ఖర్చయితే, ప్రస్తుతం రూ.12 వేలు దాటుతుండటంతో సగం నెలకే పర్సులు ఖాళీ అయి అప్పులు చేయాల్సి వస్తోందని నగరవాసులు వాపోతున్నారు.నిత్యవసరాలతో పాటు ముడిపదార్థాలు, మెమరీ చిప్‌ల ధరలు పెరగడంతో స్మార్ట్‌ఫోన్లు, టీవీలు, ల్యాప్‌టాప్‌లు, ఏసీల ధరలు కూడా గణనీయంగా పెరిగాయి. డిజిటల్‌స్టాక్ గణాంకాల ప్రకారం ఆన్‌లైన్ ల్యాప్‌టాప్‌ల సగటు ధరలు 32 శాతం, ఏసీలు 11 శాతం, స్మార్ట్‌ఫోన్ల ధరలు 7 శాతం పెరిగాయి. పండుగకు సొంతూర్లకు వెళ్దామనుకునే ప్రయాణికులపై ఆర్టీసీ స్పెషల్ బస్సుల పేరుతో 50 శాతం అదనపు ఛార్జీల భారం మోపడంతో పండుగ సంతోషం సగమైపోతోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వర్షాభావం వల్ల కూరగాయల కొనుగోళ్లు తగ్గి వ్యాపారులు కూడా తీవ్ర నష్టాలు చవిచూస్తున్నారు. రాబోయే 15-20 రోజుల్లో వర్షాలు పడకపోతే ఆహారధాన్యాల ధరలు మరో 10 నుంచి 20 శాతం పెరిగే ప్రమాదముందని వ్యాపారులు హెచ్చరిస్తున్నారు. పండుగ సీజన్‌లో డిమాండ్ ఏకంగా 30 శాతం వరకు పడిపోయిందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి సరుకుల అక్రమ నిల్వలను అరికడితేనే ధరలు కొంతైనా అదుపులోకి వస్తాయని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# కేంద్ర మంత్రివర్గంలో వేడెక్కిన రీషఫుల్

ఢిల్లీ.అక్టోబరు 16 (న్యూస్ పల్స్ కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం దీపావళి పండుగకు ముందే తమ మంత్రివర్గంలో భారీ మార్పులు, చేర్పులు చేపట్టనుందనే ఊహాగానాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. కేంద్ర సహాయ మంత్రి ఎల్. మురుగన్ తన మంత్రి పదవితో పాటు రాజ్యసభ్యత్వానికి హఠాత్తుగా రాజీనామా చేయడంతో కేబినెట్ విస్తరణపై చర్చ ఒక్కసారిగా వేడెక్కింది. గతంలో పలుమార్లు వాయిదా పడుతూ వచ్చిన ఈ కసరత్తుకు ఇప్పుడు అధిష్ఠానం ఆఖరి రూపం ఇస్తోందని, త్వరలోనే కొత్త మంత్రుల చేరిక, ప్రస్తుత మంత్రుల శాఖల మార్పులపై స్పష్టత రానుందని సమాచారం.తమిళనాడులో బిజెపిని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకే మురుగన్ రాజీనామా చేశారని పార్టీ వర్గాలు చెప్తున్నప్పటికీ, కేంద్రంలో ఖాళీ అయిన పదవులను భర్తీ చేయడం అధిష్ఠానానికి అత్యవసరంగా మారింది. అంతకుముందు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో విద్యాశాఖ బాధ్యతలను ప్రహ్లాద్ జోషికి అదనంగా అప్పగించారు. ఈ నేపథ్యంలో అదనపు భారంతో ఉన్న శాఖలను విభజించి, కొత్త ముఖాలకు అవకాశం కల్పించడంతో పాటు దక్షిణాది రాష్ట్రాల్లో పార్టీ ప్రాతినిధ్యాన్ని పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది.బి.ఎల్. వర్మ, హర్దీప్ సింగ్ పూరి, జార్జ్ కురియన్, రవ్నీత్ సింగ్ బిట్టు వంటి కీలక నేతల రాజ్యసభ పదవీకాల ముగింపు, పునరుద్ధరణ అంశాలు కూడా కేబినెట్ కూర్పును ప్రభావితం చేస్తున్నాయి. మరోవైపు 2027లో ఉత్తరప్రదేశ్, పంజాబ్ వంటి కీలక రాష్ట్రాల్లో జరగనున్న శాసనసభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సామాజిక సమతుల్యత దెబ్బతినకుండా పంకజ్ చౌధరి, హర్ష్ మల్హోత్రాల ఉదాహరణల తరహాలోనే ప్రభుత్వ పదవులు, పార్టీ బాధ్యతల మధ్య సమర్థవంతమైన సమన్వయం సాధించడమే లక్ష్యంగా బీజేపీ ముందుకు సాగుతోంది

## ఎన్‌హెచ్ 65ఆరు లైన్ల విస్తరణ పనులకు ముహూర్తం ఫిక్స్.

హైదరాబాద్ అక్టోబరు 16 (న్యూస్ పల్స్) హైదరాబాద్ నుంచి విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్65) విస్తరణకు రంగం సిద్ధమైంది. ఏపీ, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు, సరుకు రవాణా వాహనాలకు ఈ జాతీయ రహదారి అత్యంత కీలకం. అయితే, ఈ రహదారిపై రద్దీ రోజురోజుకు పెరుగుతోంది. దీంతో నిత్యం ట్రాఫిక్ జామ్ ల కారణంగా వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా పండుగుల సమయాల్లో హైదరాబాద్ శివారు ప్రాంతాల నుంచి చౌటుప్పల్, నల్గొండ, సూర్యాపేట మీదుగా ఆంధ్రప్రదేశ్ వెళ్లే మార్గంలో రద్దీ విపరీతంగా ఉంటుంది. అంతేకాక ఈ రహదారిపై వాహనాల రాకపోకల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండటంతో ప్రమాదాలుసైతం చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం నాలుగు లైన్లుగా ఉన్న హైదరాబాద్ ? విజయవాడ జాతీయ రహదారిని ఆరులైన్లుగా విస్తరించేందుకు అనుమతి లభించింది. అయితే, రహదారి విస్తరణ పనులకు ముహూర్తం ఫిక్స్ అయింది.హైదరాబాద్ ? విజయవాడ జాతీయ రహదారి ప్రస్తుతం నాలుగు వరుసలుగా ఉంది. దీనిని ఆరు లైన్ల రహదారిగా అభివృద్ధి చేసేందుకు నిర్ణయించారు. అయితే, ఈ విస్తరణ పనులు 2027 జనవరి నుంచి ప్రారంభించనున్నట్లు భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. ఢిల్లీలో సోమవారం ఎన్‌హెచ్ఏఐ ఛైర్మన్ సంతోష్‌కుమార్ యాదవ్, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి సమావేశమై విస్తరణ పనులు, రహదారి భద్రతపై చర్చించారు.రహదారి విస్తరణలో ఆరు ప్రధాన వరుసలతో పాటు సర్వీసు రోడ్లు, జంక్షన్ల మెరుగుదల, సురక్షితంగా రోడ్డు దాటేందుకు అండర్‌పాస్‌లు, అవసరమైన చోట నియంత్రిత ప్రవేశ సదుపాయాలు కీలకంగా మారనున్నాయి. ఇవి పూర్తయితే హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్లే ప్రయాణికులతోపాటు సరకు రవాణా రంగానికి కూడా ప్రయోజనం కలగనుంది.

# తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు ఐక్యతకు ప్రతీక బతుకమ్మ





**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 16:** తెలంగాణసంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ సంబరాలు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మండలకాంగ్రెస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దంపతులు మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ.

బతుకమ్మ ఆడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బతుకమ్మ కేవలం పండగ మాత్రమే కాదని తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రకృతి ఆరాధించే గొప్ప సాంస్కృతిక ప్రతీక అని పేర్కొన్నారు. ప్రాంగణంలో బంతి చామంతి గునుగు తంగేడు తదితర పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వాటి చుట్టూ మహిళలు మెప్మా ఆర్పి మహిళలు చేరి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలంటూ సంప్రదాయ గీతాలు ఆలపించారు . తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను నూ వివరించారు. మహిళలందరూ సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.

రాందాస్ నాయక్ దంపతులు బతుకమ్మ వేడుకలో లయబద్ధంగా అడుగులు వేస్తూ కోలాటంతో ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ దంపతులు టి పి సి సి కార్యదర్శి కట్ల రంగారావు మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ పార్టీ అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి వీరం శెట్టి సీతారాములు డిసిసి జిల్లా మెడికల్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ లయన్స్ కంటి హస్పటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు 13వ వార్డ్ కౌన్సిలర్ ముళ్ళపాటి విజయలక్ష్మి సీతారాములు , కౌన్సిలర్లు వేముల శ్రావణివుంద్రు వరలక్ష్మి పణి తి సైదులు తాటిపూడి సర్పంచి జవాజ అశ్విని మచ్చ బుజ్జి చెరుకూరి కిరణ్ మున్సిపల్ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని బతుకమ్మ పాటలు, ఆటలతో వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ఆకాంక్షించారు బతుకమ్మలు సాగ నింపే కార్యక్రమంలో పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు

# కాంగ్రెస్ ఓటు చోరీ సభ - సొంత ప్రభుత్వంపైనే అవిశ్వాసమా?

హైదరాబాద్ అక్టోబరు 16 తెలంగాణ వేదికగా భారీ ఎత్తున ఓటు చోరీ సభను నిర్వహించాలని, దీనికి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ముఖ్య అతిథిగా ఆహ్వానించాలని తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం నిర్ణయించింది. కేంద్ర ఎన్నికల సంఘం తీరుకు వ్యతిరేకంగా, దేశంలో ఈవీఎంల దుర్వినియోగం , ఓటర్ల తొలగింపుపై జాతీయ స్థాయిలో సాగిస్తున్న పోరాటంలో భాగంగా హైదరాబాద్‌లో ఈ బహిరంగ సభను ప్లాన్ చేశారు. అయితే, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ గడ్డపై ఈ రకమైన సభను నిర్వహించడం రాజకీయంగా పెద్ద వ్యూహాత్మక తప్పిదమని, ఇది తమ సొంత ప్రభుత్వం సాధించిన ప్రజానుకూల విజయాన్ని తమకు తామే ప్రశ్నించుకోవడం లాంటిదని పొలిటికల్ సర్కిళ్లలో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

గత శాసనసభ ఎన్నికల్లో ఇదే కేంద్ర ఎన్నికల సంఘం పర్యవేక్షణలో, అవే ఈవీఎంల ద్వారా జరిగిన పోలింగ్‌లోనే కదా కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో 64 స్థానాలు సాధించి, పదేళ్ల బిఆర్ఎస్ రహిత పాలనకు తెరదీస్తూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో పీఠాన్ని అధిరోహించింది? తాము గెలిచిన రాష్ట్రాల్లో ఎన్నికల ప్రక్రియ అంతా పవిత్రంగా, పారదర్శకంగా జరిగిందని.. ప్రజా తీర్పు వెల్లువెత్తిందని సంబరాలు చేసుకుని, బిజెపి, ఇతర ప్రత్యర్థి పార్టీలు గెలిచిన చోట్ల మాత్రం ఓటు చోరీ జరిగిందని ప్రచారం చేయడం పచ్చి ద్వంద్వ నీతి కాదా అన్న ప్రశ్నవినిపిస్తోంది. సోషల్ మీడియా వేదికల్లోనూ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ నిర్ణయంపై నెటిజన్ల నుంచి, ముఖ్యంగా ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి శ్రేణుల నుంచి సెటైర్లు పేలుతున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఇక్కడ ఈవీఎంలు సరిగ్గా పనిచేసి, పక్కనే ఉన్న మహారాష్ట్ర , లోక్‌సభ ఎన్నికల్లో ఫలితాలు తేడా వస్తే ఈవీఎంలలో తప్పు ఉందనడం ఎంతవరకు సమంజసమని నెటిజన్లు నిలదీస్తున్నారు. సొంత రాష్ట్రంలో సభ పెట్టి ఓటు చోరీ అనడం ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాధించిన విజయంపై కాంగ్రెస్ అధిష్ఠానమే అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు సంకేతాలు వెళ్తున్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో మోదీ ప్రభుత్వాన్ని డిఫెన్స్‌లో పడేసేందుకు చేస్తున్న ఈ పోరాటం.. హైదరాబాద్‌ను వేదికగా చేసుకోవడం వల్ల స్థానిక రాజకీయాల్లో అధికార పార్టీకి తీవ్ర నష్టం చేకూర్చే ప్రమాదం ఉంది.తెలంగాణలో బిఆర్ఎస్ ఇప్పటికే కాంగ్రెస్ హామీల అమలు నిరసనలు తెలుపుతోంది. ఈ సమయంలో కాంగ్రెస్ స్వయంగా ఈవీఎంలు, ఎన్నికల వ్యవస్థపై అనుమానాలు రేకెత్తించేలా సభలు నిర్వహిస్తే కాంగ్రెస్ తీరును బిఆర్ఎస్, బిజెపిలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పక్కా ప్లాన్ చేసుకుంటాయి. ఏదైనా రాజకీయ పోరాటం చేసేటప్పుడు ఆ వేదిక ఎక్కడ ఉందనేది అత్యంత కీలకం. బిజెపి బలంగా ఉన్న గుజరాత్, ఉత్తరప్రదేశ్ లేదా మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఈ ఓటు చోరీ సభలను నిర్వహిస్తే కాంగ్రెస్‌కు రాజకీయంగా లబ్ధి చేకూరేది. కానీ తమ సొంత ప్రభుత్వం కొలువుదీరిన తెలంగాణలో ఈ తరహా సభ పెట్టడం వల్ల.. కాంగ్రెస్ గెలిస్తేనేమో ప్రజాస్వామ్యం గెలిచినట్లు.. ప్రత్యర్థులు గెలిస్తే ఓటు చోరీ జరిగినట్లా? అనే ప్రతిపక్షాల విమర్శలకు కాంగ్రెస్ నేతలు సరైన సమాధానం చెప్పుకోలేని పరిస్థితి నెలకొంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం స్థిరమైన పాలన అందిస్తున్న తరుణంలో, రాహుల్ గాంధీని ఇలాంటి వివాదాస్పద అంశంతో తెలంగాణకు తీసుకురావడం కంటే.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించే వేదికగా మార్చుకుంటే కాంగ్రెస్‌కు ఎక్కువ మేలు జరిగేదని ఆ పార్టీలోని సీనియర్ నేతలే గుసగుసలాడుతున్నారు. జాతీయ స్థాయి రాజకీయ ఎజెండాను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోవడంలో కాంగ్రెస్ మరోసారి తడబడిందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

# పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్' వ్యవస్థ

హైదరాబాద్ అక్టోబరు 16 హైదరాబాద్‌లో ప్రజా రవాణాను మరింత సులువుగా, వేగంగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. సిటీలో రవాణా రద్దీని తగ్గించేందుకు మెట్రో, ఎంఎంటీఎస్, ఆర్టీసీ సర్వీసులతో పాటు 'పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్' వ్యవస్థను తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇటీవల లీ అసోసియేట్స్ సంస్థ ఇచ్చిన నివేదికను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ ప్రతిపాదిత నాలుగు కారిడార్లలో ఐటీ కారిడార్ పరిధిలోని మూడింటికి ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

రాయదుర్గం – కూకట్‌పల్లి కారిడార్

హైటెక్‌సిటీ – రాయదుర్గం నాలెడ్జి సిటీ కారిడార్

కొండాపూర్ – ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కారిడార్

ఈ మూడు మార్గాల్లో ప్రయాణించే వారికి ప్రయోజనం చేకూరేలా, ప్రతి కారిడార్‌కు మూడు వేర్వేరు ప్రత్యామ్నాయాలను సూచించాలని ఏజెన్సీని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాల్గో కారిడార్‌ను అసెంబ్లీ, లక్డీకాపూల్, సచివాలయం, ట్యాంక్‌బండ్ ప్రాంతాలను కలుపుతూ రూపొందించారు. అయితే, ఈ మార్గంలో కొన్ని సాంకేతిక సవాళ్లు ఉన్నందున, దీనిని రాణిగంజ్ వరకు పొడిగించే సాధ్యాసాధ్యాలపై మరింత లోతుగా అధ్యయనం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. పీఆర్‌టీఎస్ (పాడ్ ట్యాక్సీ) నిర్మాణానికి కిలోమీటరుకు సుమారు రూ.120 కోట్ల నుంచి రూ.180 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా. ఈ ప్రాజెక్టులో రెవెన్యూ కంటే ప్రయాణికుల భద్రత, సెఫ్టీకి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. పాతబస్తీతో సహా నగరంలోని నాలుగు మెట్రోరైలు కారిడార్ల కోసం హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రోరైలు అధికారులు జనరల్ కన్సల్టెన్సీ టెండరు గడువు మరోసారి పొడిగించారు. ముందు అక్టోబరు 8 వరకు ఉన్న గడువు ముగిసేనాటికి తగిన స్పందన రాకపోవడంతో, ఈ గడువును ఈ నెల 22వ తేదీకి పొడిగిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ పీఆర్‌టీ వ్యవస్థ, మెట్రో విస్తరణ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే, భాగ్యనగరంలో ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ప్రజలు భావిస్తున్నారు.

# ఉస్మానియా.. ఎందుకీ కష్టాలు

హైదరాబాద్ అక్టోబరు 16 హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న ఉస్మానియా ఆసుపత్రి పేరుకు పెద్దాసుపత్రి అయినా లోపల పరిస్థితులు పూర్తిగా దారుణంగా మారాయి. రోజువారీ వైద్యం కోసం వేలాది మంది రోగులు వస్తున్నప్పటికీ కనీస వసతులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. చిన్న ఎక్స్ రే తీయాలన్నా యంత్రాలు పనిచేయక రోగులు తమ స్మార్ట్ ఫోన్లలో ఫొటోలు తీసుకుని వైద్యులకు పంపాల్సిన దుస్థితి నెలకొంది. మూలపడిన సీటీ స్కాన్ యంత్రాలు రోగుల సహనాన్ని పరీక్షిస్తున్నాయి. 15 సంవత్సరాల క్రితం ఉన్న సౌకర్యాలు కూడా నేడు కరువయ్యాయి. ఉచిత వైద్యం అందే ప్రభుత్వ ఆసుపత్రిపై నమ్మకం కోల్పోయి రోగులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. డాక్టర్లే స్వయంగా రోడ్డుపైకి వచ్చి ఆందోళనలు చేపట్టాల్సి వస్తోందంటే అక్కడి సమస్యల తీవ్రత ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఆరోగ్యశ్రీ నిధులు సకాలంలో విడుదల కాకపోవడం, సప్లయర్లు మందుల సరఫరా నిలిపివేయడం ఈ సంక్షోభానికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. రూ.600 కోట్ల పెండింగ్ బకాయిలు ఉన్నట్లు సమాచారం. ఉస్మానియా ఆసుపత్రిలో కార్డియాలజీ, గ్యాస్ట్రోఎంట్రాలజీ వంటి 18 రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు ఉన్నా గుండె జబ్బుతో వచ్చేవారికి స్టెంట్ వేసే నాథుడు లేడు. ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగి ఏకంగా నాలుగేళ్లు దాటిపోవడం అక్కడి అత్యంత దయనీయ పరిస్థితిని కళ్లకు కడుతోంది. క్యాథ్ ల్యాబ్ పనిచేయకపోవడం వల్ల అత్యవసర సమయాల్లో నిమ్స్ ఆసుపత్రికి రోగులను రిఫర్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అనస్తీషియా విభాగంలో కీలక పరికరాలు లేవు. ఆర్థోపెడిక్ సర్జరీలకు అవసరమైన ఇంప్లాంట్లు రావడం లేదు. చివరికి కుట్లు వేసేందుకు ఉపయోగించే నీడిల్స్ సూచర్ మెటీరియల్స్ కూడా అందుబాటులో లేవని వైద్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓపెన్ హార్ట్ సర్జరీ చేసే బైపాస్ యంత్రానికి కనీసం బ్యాటరీ బ్యాకప్ కూడా లేదు. ఈ సమస్యల కారణంగా వైద్య విద్యార్థుల శిక్షణ కూడా తీవ్రంగా దెబ్బతింటున్నది. ఆపరేషన్ థియేటర్లలో సౌకర్యాలు లేకపోవడంతో శస్త్రచికిత్సలు అర్థంతరంగా ఆగిపోతున్నాయి. ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ కోసం దాతలు దొరికినా సర్జరీ చేసేందుకు అవసరమైన పరికరాల కొరత వేధిస్తోంది. ఐదు నెలలుగా లివర్ మార్పిడి కోసం తిరుగుతున్న చిన్నారి పరిస్థితి ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. అనుమతులు అన్నీ లభించినా మందులు లేవనే సాకుతో వైద్యం ఆలస్యం అవుతోంది. ప్రైవేట్ ఆసుపత్రులలో లక్షలాది రూపాయలు ఖర్చు చేయలేక మధ్యతరగతి పేద ప్రజలు అల్లాడిపోతున్నారు. ఆసుపత్రికి అవసరమైన మందులు సర్జికల్స్ సప్లై చేసేందుకు ట్విన్ సిటీస్ హాస్పిటల్స్ సప్లయర్స్ అసోసియేషన్ నిరాకరించింది. ఒక్క ఉస్మానియా ఆసుపత్రి నుంచి మాత్రమే సుమారు రూ.35 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని సప్లయర్లు చెబుతున్నారు. గత రెండు సంవత్సరాలుగా ఆరోగ్యశ్రీ నిధుల నుంచి ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదని వారు వాపోతున్నారు. పాత బకాయిలు పూర్తిగా చెల్లిస్తేనే మళ్లీ సరఫరా ప్రారంభిస్తామని స్పష్టం చేస్తున్నారు. ఈ నిధుల కొరత కారణంగా అన్ని రకాల వైద్య సేవలు పూర్తిగా స్తంభించిపోయాయి. తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా అందాల్సిన మందుల సరఫరా కూడా నిలిచిపోయింది. ఉస్మానియా మాత్రమే కాకుండా అనుబంధంగా ఉన్న ఎమ్ఎన్‌జే, పేట్లబురుజు మెటర్నిటీ, నీలోఫర్ ఆసుపత్రులలో కూడా పరిస్థితులు ఇందుకు భిన్నంగా లేవు. వైద్య విద్యార్థులు పీజీ సీట్లు సాధించి ఇలాంటి పెద్దాసుపత్రికి వచ్చినా సరైన రోగుల శస్త్రచికిత్సలు నేర్చుకోలేకపోతున్నారు. వైద్య పరికరాలు రిపేర్ చేయించే నాథుడు లేకపోవడంతో లక్షలాది మంది రోగుల ప్రాణాలు గాలిలో దీపంలా మారాయి. అధికారులు ప్రభుత్వ పెద్దలు స్పందించి పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని అంతా కోరుతున్నారు. బకాయిలన్నీ చెల్లించి సప్లయర్లు మళ్లీ ముందుకు వస్తేనే ఆసుపత్రి గాడిన పడుతుంది. లేకపోతే నిరుపేదలకు వైద్యం అందడం అసాధ్యంగా మారుతుంది. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే రోజు ఎప్పుడ వస్తుందోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ఉస్మానియా ఆసుపత్రిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వైద్య పరికరాల కొనుగోలుకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. మూలనపడిన యంత్రాలను వెంటనే బాగు చేయించి అందుబాటులోకి తీసుకురావాలి. సప్లయర్లతో చర్చలు జరిపి బకాయిల సమస్యను పరిష్కరించాలి. అత్యవసర మందులు సర్జికల్స్ కొరత లేకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలి. అప్పుడే రోగులకు మెరుగైన వైద్యం అందుతుంది. లేదంటే పెద్దాసుపత్రిలో ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతూనే ఉంటుంది. వైద్యులు రోడ్డెక్కి నిరసన తెలపాల్సిన దుస్థితి పోయి ప్రశాంతంగా వైద్యం అందించే వాతావరణం కల్పించాలి. అనుబంధ ఆసుపత్రుల పరిస్థితిని కూడా మెరుగుపరచాలి. యువతకు సరైన శిక్షణ అందేలా చూడాలి. ప్రభుత్వ స్పందనపైనే ఉస్మానియా భవిష్యత్తు ఆధారపడి ఉంది.

## రామగుండం పద్మశాలి సేవా సంఘం నూతన అధ్యక్షుడిగా అనుమ రాజమల్లు..

### ప్రధాన కార్యదర్శిగా బూర్ల దామోదర్, కోశాధికారిగా అన్నల్ దాస్ శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక..

పెద్దపల్లి/గోదావరిఖని, అక్టోబర్-16, ప్రజాబలం ప్రతినిధి: రామగుండం కార్పొరేషన్ పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా





అనుమ రాజమల్లు, ప్రధాన కార్యదర్శిగా బూర్ల దామోదర్, కోశాధికారిగా అన్నల్ దాస్ శ్రీనివాస్ ఏకగ్రీవంగా నియమితులయ్యారు.

పద్మశాలి సేవా సంఘం అభివృద్ధితో పాటు పద్మశాలి సామాజిక వర్గం ఐక్యత, అభ్యున్నతి, సంక్షేమానికి కృషి చేయాలనే లక్ష్యంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. పద్మశాలి సేవ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ, సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు నూతన కార్యవర్గం కృషి చేయాలని పలువురు పద్మశాలి కుల బంధవులు ఆకాంక్షించారు. రామగుండం కార్పొరేషన్ ఏరియా పద్మశాలి సేవా సంఘం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు అనుమ రాజమల్లు, ప్రధాన కార్యదర్శి బూర్ల దామోదర్, కోశాధికారి అన్నల్ దాస్ శ్రీనివాస్‌లకు పలువురు పద్మశాలి సంఘం ప్రతినిధులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం మాజీ అధ్యక్షులు బండారి రాజమల్లు, మంచికట్ల బిక్షపతి, సుంక లక్ష్మీరాజం, వంగ వీరస్వామి, కొండి లక్ష్మీపతి, సిరిమల్లె జయారాములు, సిరిపురం మాణిక్యం, గుండా రాజు, వడ్డేపల్లి దినేష్, మాటేటి సతీష్, బొద్దుల వేణు, తాటికొండ రవీందర్, తాటిపాముల రాజేశం, వేముల మోహన కృష్ణ, తౌటం శాంత, రజిత, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రబీ సాగుపై నీలినీడలు..!

హైదరాబాద్ అక్టోబరు 16 ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే అన్నదాతలు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. ఈ సమయంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు అనూహ్యంగా మారాయి. ఎల్ నినో ప్రభావం వలన వర్షాలు సరిగ్గా కురవలేదు. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటాయి. గత ఏడాది 92 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఇందులో వరి పంట ఏప్రిల్ వరకు 65 లక్షల ఎకరాలకు చేరింది. పౌర సరఫరాల శాఖ 40 లక్షల టన్నుల ధాన్యం సేకరించింది. ప్రస్తుత వానాకాలంలో కోటి 26 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగయ్యాయి. ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే అన్నదాతలు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. ఈ సమయంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు అనూహ్యంగా మారాయి. ఎల్ నినో ప్రభావం వలన వర్షాలు సరిగ్గా కురవలేదు. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటాయి. గత ఏడాది 92 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఇందులో వరి పంట ఏప్రిల్ వరకు 65 లక్షల ఎకరాలకు చేరింది. పౌర సరఫరాల శాఖ 40 లక్షల టన్నుల ధాన్యం సేకరించింది. ప్రస్తుత వానాకాలంలో కోటి 26 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగయ్యాయి. ఇందులో వరి విస్తీర్ణం 57 లక్షల ఎకరాలకు పరిమితమైంది. ప్రభుత్వం ఆరుతడి పంటలు వేయాలని ముందే హెచ్చరించింది. అయినా రైతులు బోరుబావుల మీద ఆశలతో పెట్టుబడులు పెట్టారు. ఇప్పుడు చేతికి వచ్చే దశలో నీరు అందక పంటలు ఎండుముఖం పట్టాయి. రైతులు ట్యాంకర్ల ద్వారా నీరు తెచ్చి పంటలను కాపాడుకోవడానికి పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. యాసంగి సీజన్ రాబోయే రోజుల్లో రాష్ట్ర రైతాంగానికి అతిపెద్ద సవాలుగా మారుతోంది. ఎల్ నినో ఎఫెక్ట్ వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది. దీనికి తోడు వేసవి కాలం కూడా తోడైతే పరిస్థితి మరింత దిగజారిపోతుంది. రబీ సాగు పూర్తిగా బోరుబావుల మీదనే ఆధారపడి ఉంటుంది. భూగర్భ జలాలు పడిపోవడం వల్ల బోర్లు సరిగ్గా పనిచేయడం లేదు. విద్యుత్ వినియోగం భారీగా పెరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సమీక్షించారు. విద్యుత్ పొదుపుగా వాడుకోవాలని, లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నిలిపివేయాలని చెప్పారు. ఓపెన్ మార్కెట్లో కొందామన్నా కరెంటు దొరకని పరిస్థితి ఏర్పడింది. పరోక్షంగా కోతలు తప్పవనే సంకేతాలు రావడంతో అన్నదాతల్లో ఆందోళన పెరిగింది. గత యాసంగితో పోలిస్తే ఈసారి సాగు విస్తీర్ణం భారీగా తగ్గే అవకాశం ఉంది. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఈసారి రబీలో 50 లేదా 60 లక్షల ఎకరాలకు మించి సాగు జరిగే అవకాశం కనిపించడం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో రబీ సాగు క్రాప్ హాలీడే వైపు వెళ్తుందనే చర్చ జోరుగా సాగుతోంది. ఖరీఫ్‌లో పంటలు వేసి ఆర్థికంగా నష్టపోయిన రైతులు అప్పులపాలయ్యారు. ఇప్పుడు మళ్లీ యాసంగిలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరి దగ్గరా డబ్బులు లేవు. బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. ప్రైవేట్ అప్పులు చేస్తే వడ్డీలు కట్టలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో స్వచ్ఛందంగా క్రాప్ హాలీడే ప్రకటించాలా లేక ప్రభుత్వం చెప్పినట్లు ఆరుతడి పంటలు వేయాలా అని ఆలోచిస్తున్నారు. కూరగాయలు పండించినా మార్కెట్లో సరైన గిట్టుబాటు ధర దొరుకుతుందనే నమ్మకం లేదు. మార్కెటింగ్ సౌకర్యాలు లేకపోవడం రైతులను మరింత కలవరపెడుతోంది. వ్యవసాయ విశ్వవిద్యాలయం కొత్త ప్రణాళికలు రచిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు చాలా భిన్నంగా ఉన్నాయి. అధికారులు మాత్రం కేవలం వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటల వైపు వెళ్లాలని పదే పదే సూచిస్తున్నారు. కానీ రైతులు మాత్రం పెట్టుబడి భద్రత లేక వెనుకంజ వేస్తున్నారు. సాగునీటి సమస్యతో పాటు రాబోయే రోజుల్లో తాగునీటి సమస్య కూడా తీవ్రరూపం దాల్చనుంది. రిజర్వాయర్లలో నిల్వ ఉన్న నీరు సరిపోతుందా లేదా అనే సందేహం అధికారుల్లో నెలకొంది. గ్రామాలకు, పట్టణాలకు తాగునీరు అందించడం ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారుతోంది. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటన ముగించుకుని రాగానే ఈ అంశంపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తారు. నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ఎలాంటి నష్టపరిహారం ప్రకటిస్తారోనని రైతులు చూస్తున్నారు. విద్యుత్ కోతలు లేకుండా చూస్తామని హామీ ఇస్తేనే రైతులు ముందుకు వస్తారు. లేదంటే సాగుకు దూరంగా ఉండటమే మేలని భావిస్తున్నారు. ఎల్ నినో ప్రభావం వల్ల కేవలం వ్యవసాయ రంగం మాత్రమే కాకుండా అనుబంధ రంగాలు కూడా దెబ్బతిన్నాయి. పాల ఉత్పత్తి తగ్గిపోవడం, పశువులకు దాణా దొరకకపోవడం రైతులను కృంగదీస్తోంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. ఈ క్లిష్ట పరిస్థితిని ప్రభుత్వం ఎలా ఎదుర్కొంటుంది, రైతులకు ఏవిధంగా భరోసా ఇస్తుంది అనేది రానున్న కాలంలో తేలనున్న ప్రధానమైన అంశం. ఈ సంక్షోభం నుంచి బయటపడటానికి సమగ్రమైన కార్యాచరణ అవసరం. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో సహాయం అందించాలి. గతంలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఎకరానికి 20 వేల రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. విద్యుత్ సరఫరాను క్రమబద్ధీకరించి పగటిపూటే 9 గంటల విద్యుత్ ఇవ్వాలని కోరుతున్నారు. లేదంటే గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఆందోళనలకు దిగే అవకాశం ఉంది. ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టాలి. ముఖ్యంగా డ్రిప్ ఇరిగేషన్ పద్ధతులను ప్రోత్సహించి నీటిని వృథా కాకుండా చూడాలి. అధికారుల పర్యవేక్షణలో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తేనే కొంతవరకు నష్టాన్ని తగ్గించవచ్చు. లేదంటే వ్యవసాయ రంగానికి కోలుకోలేని దెబ్బ తగులుతుంది. వచ్చే యాసంగి సీజన్ రాష్ట్రంలో రైతుల జీవితాలను తలకిందులు చేసేలా కనిపిస్తోంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి సరైన నిర్ణయాలు తీసుకుంటేనే అన్నదాతలు ఆత్మహత్యల బారిన పడకుండా బతకగలరు.

# తెలంగాణ సీఎంవోపై పర్సంటేజీ ఆరోపణలు

తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న మౌలిక వసతుల ప్రాజెక్టుల టెండర్ల కేటాయింపులు, బిల్లుల చెల్లింపులపై అవకతవకలు, అవినీతి ఆరోపణలు గుప్పిస్తూ ఆర్‌వీఎం కన్‌స్ట్రక్షన్స్ ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నామా రమేశ్.. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నాయకత్వానికి లేఖ రాసి దాన్ని మీడియాకు లీక్ చేశారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ పరిధిలోని రేడియల్ రోడ్-2 ప్రాజెక్టు మూడు ప్యాకేజీల టెండర్లలో అక్రమాలు జరిగాయని ఆయన లేఖలో వివరించారు. సాధారణంగా 10 నుంచి 12 పెద్ద కంపెనీలు పాల్గొనే ఇలాంటి ప్రతిష్టాత్మక టెండర్లలో.. కేవలం నాలుగు సంస్థలు మాత్రమే పాల్గొనేలా సీఎం కార్యాలయం నుంచి ఇతర కాంట్రాక్టర్లకు బెదిరింపు ఫోన్ కాల్స్ వెళ్లాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగానే నిర్ణయించిన సంస్థలకే పనులు కట్టబెట్టేలా ముందస్తు ఒప్పందాలు కుదిరాయని అందులో పేర్కొన్నారు. ఈ టెండర్ల ప్రక్రియలో సుశీ ఇన్‌ఫ్రా సంస్థను ఉద్దేశపూర్వకంగానే డిస్క్వాలిఫై చేశారని నామా రమేశ్ లేఖలో ప్రముఖంగా లేవనెత్తారు. ఇండో-చైనా సరిహద్దు వంటి అత్యంత క్లిష్టమైన ప్రాంతాల్లో 250 కిలోమీటర్లకు పైగా రోడ్లను విజయవంతంగా నిర్మించిన అపార అనుభవం సుశీ ఇన్‌ఫ్రాకు ఉందని తెలిపారు. టెక్నికల్ ఎవాల్యుయేషన్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇచ్చిన అనుభవ పత్రంపై ఎస్ఈ కౌంటర్‌సైన్ లేదనే కుంటిసాకుతో దానిని తిరస్కరించారని, ఆ తర్వాత ప్రత్యామ్నాయ పత్రాలు సమర్పించినా అధికారులు నిరాకరించారని పేర్కొన్నారు. ఎల్-1 బిడ్డర్లు నిర్దేశిత విలువ కంటే 3 నుంచి 15 శాతం అధిక ధరలను కోట్ చేయగా.. సుశీ ఇన్‌ఫ్రా కోట్ చేసిన ధరలు దాదాపు రూ.600 కోట్లు తక్కువగా ఉన్నప్పటికీ, ఆ సంస్థను పక్కనపెట్టి ప్రభుత్వ ఖజానాకు నష్టం చేకూర్చారని లేఖలో ఆరోపించారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మధ్య ఉన్న రాజకీయ విభేదాల కారణంగానే.. రాజగోపాల్ రెడ్డి కుటుంబానికి చెందిన సుశీ ఇన్‌ఫ్రాను లక్ష్యంగా చేసుకుని ఈ అన్యాయానికి పాల్పడ్డారని పేర్కొంటూ సంస్థ ఇప్పటికే కోర్టును ఆశ్రయించిందని వెల్లడించారు. ఈ టెండర్ల గోల్‌మాల్‌తో పాటు, రాష్ట్రంలో ప్రాజెక్టుల కేటాయింపులకు గాను కాంట్రాక్టర్ల నుంచి ఏకంగా 15 శాతం కమిషన్లు డిమాండ్ చేస్తున్నారనే సంచలన ఆరోపణను కూడా లేఖలో ప్రస్తావించారు. ఇది బహిరంగ రహస్యమైనప్పటికీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఎవరూ నోరు మెదపడం లేదని, కమిషన్లు చెల్లించిన కాంట్రాక్టర్లకే బిల్లుల విడుదలలో ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. గత మూడేళ్లుగా ధ్రువీకరించిన బిల్లులకు సంబంధించి దాదాపు రూ.20,000 కోట్ల చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని విడుదల చేయించుకోవడానికి కూడా భారీ ఎత్తున కమిషన్లు డిమాండ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు రాక ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి ఇప్పటికే పలువురు కాంట్రాక్టర్లు ప్రాణాలు కోల్పోయారని, నిరాశానిస్పృహల్లో ఉన్నారని పేర్కొన్నారు. పాత పనులకు బిల్లులు చెల్లించలేని ప్రభుత్వం.. కొత్త టెండర్లను ఎలా పిలుస్తుందో అర్థం కావడం లేదని నిలదీశారు. ఈ తీవ్రమైన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తక్షణమే జోక్యం చేసుకోవాలని నామా రమేశ్ విజ్ఞప్తి చేశారు. ఏ శాఖకు గానీ, రాజకీయ పార్టీకి గానీ ఎలాంటి కమిషన్లు ఇవ్వాల్సిన అవసరం లేకుండా.. బిల్లులన్నీ ఎప్పటికప్పుడు సకాలంలో చెల్లించేలా పారదర్శక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. అధికారం ఉన్నవారితో కుమ్మక్కై పనులు దక్కించుకునే ప్రీ-అరేంజ్డ్ టెండర్ల సంస్కృతికి చరమగీతం పాడుతూ సుశీ ఇన్‌ఫ్రాకు మద్దతుగా నిలవాలని, అర్హులైన కాంట్రాక్టర్లందరికీ సమాన అవకాశాలు కల్పించేలా ఓపెన్ టెండరింగ్ విధానాన్ని పునరుద్ధరించాలని పిలుపునిచ్చారు. నిర్మాణ రంగాన్ని అవినీతి, అవకతవకల నుంచి కాపాడేందుకు కాంట్రాక్టర్లంతా ఐక్యంగా పోరాడాలని స్పష్టం చేశారు. లేఖను బయట పెట్టడం మాత్రమే కాదు.. మీడియాతోనూ ఇవే ఆరోపణలు చేశారు. ఈ నామా రమేష్‌కు.. ఇంటి పేరు కారణంగా చాలా మంది మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావుకు సంబంధించిన వారని అనుకుంటున్నారు కానీ.. ఈ నామా రమేష్ కు మాజీ ఎంపీకి ఎలాంటి సంబంధం లేదు.

# వేములవాడలో ఏడు రోజుల సద్దుల బతుకమ్మ సంబరం

**ఏడో రోజే పూల పండుగకు ముగింపు..**
**తరతరాలుగా వస్తున్న ప్రత్యేక సంప్రదాయం**
**మూలవాగు తీరాన పూల పరిమళాలు..**
**బతుకమ్మ పాటలతో మార్మోగిన రాజన్న క్షేత్రం**







**వేములవాడ ప్రజాబలం ప్రతినిధి, అక్టోబరు 16:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగకు వేములవాడలో ప్రత్యేక గుర్తింపు ఉంది. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో తొమ్మిది రోజులపాటు బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తుండగా, దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడలో మాత్రం ఏడు రోజులకే సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహించడం విశేషం. తరతరాలుగా కొనసాగుతున్న ఈ ప్రత్యేక ఆచారం వెనుక స్థానికంగా ప్రచారంలో ఉన్న చారిత్రక కథనాలు ఈ పూల పండుగకు మరింత ప్రత్యేకతను చేకూరుస్తున్నాయి.

ఏడు రోజుల బతుకమ్మ.. వేములవాడకే ప్రత్యేకం!

బతుకమ్మ అంటే పూలను పేర్చి ఆడుకునే పండుగ మాత్రమే కాదు.. ప్రకృతిని ఆరాధించే గొప్ప సంప్రదాయం. వర్షాకాలం ముగింపు దశలో ప్రకృతి పూలతో పరవశించే సమయంలో మహిళలు తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలతో బతుకమ్మలను అందంగా అలంకరిస్తారు. వాటి చుట్టూ వలయంగా చేరి పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ గౌరీదేవిని పూజిస్తారు.

అయితే వేములవాడలో బతుకమ్మ పండుగను ఏడు రోజుల్లోనే నిర్వహించడానికి సంబంధించి స్థానికంగా ఒక కథనం ప్రచారంలో ఉంది. పూర్వం ఒక రాజు తన కుమార్తె పుట్టింట్లోనూ, మెట్టినింట్లోనూ బతుకమ్మ పండుగను ఆనందంగా జరుపుకునే అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో వేములవాడలో ఏడు రోజుల్లో సద్దుల బతుకమ్మ నిర్వహించేలా ఏర్పాటు చేసినట్లు చెబుతారు. ఈ సంప్రదాయం అప్పటి నుంచి కొనసాగుతోందని స్థానికులు వివరిస్తుంటారు. అయితే ఈ కథనానికి సంబంధించిన చారిత్రక ఆధారాలపై మరింత పరిశోధన అవసరం.

మూలవాగు తీరాన పూల జాతర

వేములవాడ పట్టణంలోని మూలవాగు వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ తిప్ప ఈ వేడుకలకు ప్రధాన వేదికగా నిలిచింది. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలను తీసుకొని మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సంప్రదాయ వస్త్రధారణలో అలంకరించుకున్న మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి ఆటపాటలతో సందడి చేశారు.

తరతరాలుగా వస్తున్న జానపద బతుకమ్మ పాటలు మూలవాగు పరిసరాలను మార్మోగించాయి. మహిళలు ఒకరితో ఒకరు కలిసి బతుకమ్మ ఆడుతూ తమ కుటుంబాల సుఖసంతోషాలు, పాడిపంటల సమృద్ధి, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు. పూల అందాలు, మహిళల కోలాటాలు, సంప్రదాయ గీతాలతో మూలవాగు పరిసరాలు పండుగ శోభను సంతరించుకున్నాయి.

పట్టణంలోని వివిధ వీధుల నుంచి మహిళలు బతుకమ్మలతో తరలిరావడంతో ఎక్కడ చూసినా పూల పండుగ సందడి కనిపించింది. చిన్నా పెద్దా తేడా లేకుండా మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

వెలుగుల జిలుగుల్లో మూలవాగు

సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని వేములవాడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మూలవాగు వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాల అలంకరణలు పండుగ వాతావరణాన్ని మరింత శోభాయమానంగా మార్చాయి. రంగురంగుల లైటింగ్స్ మధ్య బతుకమ్మలు కనువిందు చేశాయి. బతుకమ్మ పాటలతో పాటు విద్యుత్ దీపాల కాంతులు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

మహిళలు సౌకర్యవంతంగా బతుకమ్మ ఆడుకునేందుకు అవసరమైన ఏర్పాట్లపై మున్సిపల్ యంత్రాంగం దృష్టి సారించింది. మూలవాగు పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొనడంతో పట్టణ ప్రజల్లో ఉత్సాహం వెల్లివిరిసింది.

ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ పుల్కం రాజు, కౌన్సిలర్లు, ఇతర పట్టణ ప్రముఖులు హాజరయ్యారు. మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల ప్రాంగణంలో పండుగ సందడిని వీక్షించారు.

తెలంగాణ అస్తిత్వాన్ని, మహిళల ఐక్యతను, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని చాటిచెప్పే బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవడం విశేషం. స్థానికంగా కొనసాగుతున్న ప్రత్యేక ఆచారాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది.

ప్రకృతిని పూజించే పూల పండుగబతుకమ్మ పండుగలో ఉపయోగించే పూలు తెలంగాణ గ్రామీణ జీవన విధానానికి, ప్రకృతి వైవిధ్యానికి ప్రతీకలుగా నిలుస్తాయి. వర్షాకాలంలో విరబూసే తంగేడు, గునుగు వంటి పూలతో బతుకమ్మలను పేర్చడం ప్రకృతితో మానవ సంబంధాన్ని ప్రతిబింబిస్తుంది. మహిళలు సమూహాలుగా చేరి పాటలు పాడటం, సంప్రదాయాలను పంచుకోవడం కుటుంబ బంధాలను, సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయి.వేములవాడలో ఏడు రోజులకే సద్దుల బతుకమ్మను నిర్వహించే ప్రత్యేక సంప్రదాయం ఈ పండుగకు స్థానిక సాంస్కృతిక గుర్తింపును అందిస్తోంది. మూలవాగు తీరాన పూలతో, పాటలతో, విద్యుత్ దీపాల వెలుగులతో జరిగిన వేడుకలు పట్టణంలో పండుగ శోభను నింపాయి. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ సంప్రదాయం తరతరాలకు కొనసాగాలని ఆకాంక్షిస్తూ వేములవాడలో పూల పండుగ ఘనంగా ముగిసింది.

## వైభవంగా అయ్యప్ప స్వామి ఆలయ ప్రతిష్ట..

**హాజరైన ఎమ్మెల్యే మట్టా రాగమయి,**
**ఘన స్వాగతం పలికిన**
**జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి**
**ఆలయానికి విరాళం అందించిన అడపా అనిల్ చౌదరి.**
**పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులు..**

**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 16:**తల్లాడ మండల పరిధిలోని నూతనకల్లు గ్రామంలో హరిహర సుత అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్టా మహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకకు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ముఖ్య అతిథులకు ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు మంగళవాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, భక్తుల శరణుఘోషతో నూతనకల్లు గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.





ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో యువత ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కి తన స్వాగతం పలికారు.ముఖ్య అతిథులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామంలో అయ్యప్ప స్వామి ఆలయాన్ని ప్రతిష్ఠించడం శుభపరిణామమని, స్వామివారి కృపాకటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను, ప్రశాంతతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

అనిల్ చౌదరి వెంట యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సేవలందించారు.

ఈ కార్యక్రమంలో

ఆలయ కమిటీ నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు మరియు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన అయ్యప్ప భక్తులు, మహిళలు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం పంపిణీ చేశారు.

**రుద్రవరంలో తొలిసారిగా అమ్మవారి బిందె సేవ**
**సరస్వతీ దేవి అలంకారంలో వాసవి మాత.**

రుద్రవరం మండల కేంద్రం రుద్రవరంలో దసరా నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో అత్యంత పవిత్రమైన మూల నక్షత్రం పర్వదినాన్ని పురస్కరించుకుని వాసవి మాత చదువుల తల్లి, జ్ఞానప్రదాయిని అయిన 'సరస్వతీ దేవి' అలంకారంలో భక్తులకు కనువిందు చేశారు. ఈ ఏడాది ఉత్సవాల్లో తొలిసారిగా అమ్మవారి 'బిందె సేవ'ను అత్యంత ఘనంగా ప్రారంభించడం విశేషం. ఉదయం ఆలయంలో భక్తిశ్రద్ధలతో వెండి బిందెకు కలశ పూజ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ఉపవాస దీక్షతో ఉన్న యువకులు అమ్మవారి బిందెను తలపై ఎత్తుకుని పురవీధుల్లో అత్యంత వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ ఊరేగింపులో ఆలయ కమిటీ ఏర్పాటుచేసిన కోలాట ప్రదర్శనలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పెద్దలు, సభ్యులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని చదువుల తల్లి ఆశీస్సులు పొందారు

## రెండు బంగారు పతకాలతో సత్తా చాటిన వేములకొండ చరణ్ గౌడ్

**హైదరాబాదులో జరిగే జాతీయస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు అర్హత**

**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 16:** ఖమ్మం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 15న ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి 20వ జాతీయ అంతర్ జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో వేములకొండ చరణ్ గౌడ్ ప్రతిభ కనబరిచాడు. పెంటాథ్లాన్, 80 మీటర్ల హర్డిల్స్ పోటీల్లో పాల్గొని రెండు బంగారు పతకాలు సాధించాడు. ఈ విజయంతో జాతీయస్థాయి(నేషనల్ ) జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించాడు.




వికారాబాద్ జిల్లా సదాశివపేటలోని వోక్సల్ యూనివర్సిటీ ప్రాంగణంలో నవంబర్ 14 నుంచి 16 వరకు జరగనున్న జాతీయస్థాయి(నేషనల్) జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో చరణ్ గౌడ్ పాల్గొననున్నాడు. ప్రస్తుతం చరణ్ గౌడ్ ఖమ్మంలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ అకాడమీలో, సర్దార్ పటేల్ స్టేడియంలో తెలంగాణ సీనియర్ అథ్లెటిక్స్ కోచ్ మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్నాడు. ఖమ్మంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు.

జిల్లాస్థాయి పోటీల్లో రెండు బంగారు పతకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు అర్హత పొందిన చరణ్ గౌడ్‌ను కోచ్ మహమ్మద్ గౌస్, కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బంది, గ్రామ పెద్దలు అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లోనూ రాణించి ఖమ్మం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## గౌడ్ సంఘం వసతి గృహం

పటాన్ చెరు తెలంగాణ రాష్ట్రంలోని గౌడ కులస్తుల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం నందిగామ గ్రామంలో నూతనంగా నిర్మించిన గౌడ హాస్టల్ భవనాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్.మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, హాస్టల్ ఫౌండర్ చక్రవర్తి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్. గౌడ సంఘం రాష్ట్ర స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిదులు లాంఛనంగా ప్రారంభించారు. గౌడ హాస్టల్ భవన నిర్మాణానికి భూమి దానం చేసిన దొంతి లక్ష్మీనారాయణ గౌడ్‌ను పీసీసీ అధ్యక్షుడు ఘనంగా సన్మానించి అభినందించారు. సమాజ అభివృద్ధి కోసం విలువైన భూమిని దానం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి ఉదారత, సామాజిక బాధ్యత ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తాయని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్గౌడ విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా హాస్టల్ భవనాన్ని నిర్మించాలని మంత్రి సూచించారు. ఈ భవనంలో చదువుకున్న విద్యార్థులు భవిష్యత్తులో సివిల్ సర్వెంట్లుగా ఎదిగి సమాజానికి సేవలందించే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించడంతోపాటు, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో గౌడ పెద్దలు, సంఘాల ప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని కోరారు.కోకాపేటలో హాస్టల్ భవన నిర్మాణానికి సంబంధించి భూముల నిర్వహణ కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. భవన నిర్మాణానికి తాను ముందుండి సహకరిస్తానని, అవసరమైన ప్రభుత్వ అనుమతులు పొందేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. హాస్టల్ నిర్మాణం త్వరితగతిన ముందుకు సాగేందుకు గౌడ సంఘాల నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు

# భారతీయ కళా సాంస్కృతిక సేవకై స్వచ్ఛంద సేవా సంస్థలకు ఆహ్వానం



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**
హైద్రాబాద్ అక్టోబర్ 16:భారతీయ కళా సాంస్కృతిక సేవకై స్వచ్ఛంద సేవా సంస్థలకు ఆహ్వానం డాక్టర్ ఆదినారాయణ ఆదిలీల ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు భారతదేశంలో భారతీయ కళా సాంస్కృతిక ప్రచారానికై మరియు ప్రజల్లో చైతన్యానికై స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలని ఆ దిలీల ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆదినారాయణ పిలుపునిచ్చారు మియాపూర్ లోని ఆదిలీల ఫౌండేషన్ కార్యాలయంలో డాక్టర్ ఆదినారాయణ మాట్లాడుతూ అది లీలా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలను ఢిల్లీలోనూ మరియు ఇతర నగరాల్లోనూ నిర్వహించి ప్రజల్లో మన కలల పట్ల సాంప్రదాయాల పట్ల చైతన్యము మరియు ఐకమత్యం తీసుకుని వచ్చే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు కలిసి వచ్చే స్వచ్ఛంద సేవా సంస్థలను కలుపుకొని భారతదేశం మొత్తం పర్యటించి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు అందుకుగాను స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో మాతృదేవోభవ సత్సంగ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేబీ శ్రీధర్ సి నారాయణ ఎక్స్ ఎమ్మెల్యే చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సి నాగరాజు పాల్గొన్నారు

# నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి!

## (హెచ్. ప్రతాప్)

ప్రాణాలను కాపాడాల్సిన మందులే మత్తు వ్యసనాలకు దారితీస్తే పరిస్థితి ఏమిటి? వైద్యుల సూచన లేకుండా నియంత్రిత మందులు విక్రయిస్తే ప్రజారోగ్యానికి రక్షణ ఎక్కడ? తెలంగాణవ్యాప్తంగా ఔషధ విక్రయాలపై నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ఏకంగా 137 మెడికల్ షాపుల్లో నిబంధనల ఉల్లంఘనలు బయటపడటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రజల ఆరోగ్యంతో ముడిపడిన ఔషధ వ్యాపారంలో ఇలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోవడం పర్యవేక్షణను మరింత పటిష్ఠం చేయాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తోంది.

తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్ (టీజీ సేఫ్) ఔషధ విభాగం అక్టోబర్ 15న రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం పోలీసుల సహకారంతో హైదరాబాద్‌లోని సరూర్‌నగర్, బాలాపూర్, హయత్‌నగర్, ముషీరాబాద్, సికింద్రాబాద్, బేగంపేట, అంబర్‌పేట ప్రాంతాలతోపాటు వివిధ జిల్లాల్లో తనిఖీలు చేపట్టింది.

ప్రధానంగా నైట్రాజెపామ్, అల్ప్రాజోలం, ట్రామడాల్, టాపెంటడాల్, జోల్పిడెమ్, ప్రెగాబాలిన్ కలిగిన ఔషధాలు, కోడీన్ ఆధారిత దగ్గుమందుల విక్రయాలను పరిశీలించారు. ఈ మందులకు వైద్యపరమైన ఉపయోగాలున్నప్పటికీ, వైద్యుల పర్యవేక్షణ లేకుండా వినియోగిస్తే దుర్వినియోగం, ఆధారపడే ప్రమాదం, ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు.

తనిఖీల్లో కొన్ని దుకాణాలు వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. మరికొన్నిచోట్ల రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ అందుబాటులో లేకుండానే ఔషధాలు విక్రయించడం, వినియోగదారులకు బిల్లులు ఇవ్వకపోవడం, కొనుగోలు విక్రయ రికార్డులు నిర్వహించకపోవడం వంటి లోపాలు బయటపడ్డాయి. షెడ్యూల్ హెచ్1 మందులకు సంబంధించిన తప్పనిసరి రిజిస్టర్ల నిర్వహణలోనూ ఉల్లంఘనలు గుర్తించారు. డెకాయ్ ఆపరేషన్లు, నమూనా కొనుగోళ్ల ద్వారా అధికారులు నిబంధనల అమలును పరిశీలించారు.

నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించిన 137 దుకాణాలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సంబంధిత యజమానుల వివరణలు పరిశీలించిన అనంతరం ఉల్లంఘనల తీవ్రతను బట్టి లైసెన్సులను సస్పెండ్ చేయడం లేదా రద్దు చేయడం వంటి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

ఈ పరిణామాలు మెడికల్ షాపుల యజమానుల బాధ్యతారాహిత్యంపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఔషధ విక్రయం కేవలం లాభార్జన కోసం చేసే వ్యాపారం కాదు. ప్రజల ప్రాణాలతో ముడిపడిన బాధ్యతాయుతమైన సేవ. ముఖ్యంగా యువతలో మత్తుమందుల దుర్వినియోగాన్ని నిరోధించాల్సిన సమయంలో నియంత్రిత ఔషధాల విక్రయంలో నిబంధనలను ఉల్లంఘించడం అత్యంత ఆందోళనకరం.

ప్రతి మెడికల్ షాపులో అర్హతగల ఫార్మసిస్ట్ అందుబాటులో ఉండాలి. ప్రిస్క్రిప్షన్ అవసరమైన మందులను వైద్యుల సూచన మేరకే విక్రయించాలి. కొనుగోలు, విక్రయ వివరాలను పారదర్శకంగా నిర్వహించాలి. నిరంతర తనిఖీలు చేపట్టి, ఉల్లంఘనలు రుజువైన దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో నిబంధనలు పాటిస్తున్న వ్యాపారులకు తగిన ప్రోత్సాహం అందించాలి.

మందుల దుకాణాలు ప్రజలకు ఆరోగ్యంపై భరోసా కల్పించే కేంద్రాలుగా ఉండాలి తప్ప, మత్తు వ్యసనాలకు మార్గాలుగా మారకూడదు. వ్యాపార లాభాలకన్నా ప్రజల ప్రాణాలే ముఖ్యమనే బాధ్యత ప్రతి మెడికల్ షాపు యజమాని గుర్తించాలి!

# ది డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**
హైదరాబాద్ అక్టోబర్ 16: ది డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నేడు మానవతా దృక్పథంతో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నిరుపేదలు, వృద్ధులు, కార్మికులు, చిన్నారులు మరియు ఆహారం అవసరమైన పలువురికి ఉచితంగా భోజనం అందించారు. సేవాభావంతో సొసైటీ సభ్యులు, వాలంటీర్లు స్వయంగా పాల్గొని భోజనం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ "మానవ సేవే మాధవ సేవ" అనే స్ఫూర్తితో సమాజంలోని అవసరమైన వారికి అండగా నిలవడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆరోగ్యం, విద్య, అన్నదానం మరియు ఇతర సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ ది డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఎక్స్యూటివ్ డైరెక్టర్ జి మాధవి కృతజ్ఞతలు తెలిపారు.



# కేటీఆర్ నువ్వు పశువా, గడిదా?

### కేటీఆర్ 12వేల అమరవీరుల ఉసురు కుటుంబాల ఉసురు తగులతది కేటీఆర్ పై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం కీలక వ్యాఖ్యలు




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**
హైద్రాబాద్ అక్టోబర్ 16;కేటీఆర్ నువ్వు పశు వా, గడిదా?కేటీఆర్ 12వేల అమరవీరుల ఉసురు కుటుంబాల ఉసురు తగులతది అంటూ కేటీఆర్ పై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం కీలక వ్యాఖ్యలు చేశారు.గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ దుర్మార్గుడా కేటీఆర్ అమర వీరుల ఉసురు తగిలి నువ్వు సర్వ నాశనం అవ్వడం ఖాయ మన్నారు.

కేటీఆర్ ముబాయ్ కట్టిన హోటల్స్ పర్సెంటేజ్ ఎంత?

సర్వే నంబర్ ,5వేల గజాలలో ఎట్ల కట్టినవో దాట నా దగ్గర ఉంది

మొత్తం నీపని మీద నే తిరుగుతున్న కేటీఆర్ నువ్వు పరేషాన్ కాకుఅని అన్నారు.

2018 డిసెంబర్ 5న ఢిల్లీలో 2వేల కోట్ల 25 ఎకరాలు కొన్నాడు

ఢిల్లీలో ఉన్న 25ఎకరాల భూమి డాటా కూడా నా దగ్గర ఉంది

2014 లో పెట్టిన మెడికవర్ ముఖ్యమంత్రి కూతురు ది అంటుండు

నీకు నీతి నిజాయితీ ఉంటే అపద్దాలు మాట్లాడకు

×జ కోహినూర్ లో 25% కేటీఆర్ కు షేర్ ఉందని ఆరోపించారు.

×ఖ మాల్ లో నీకు 25% షేర్ ఉందా, లేదా?

×ు కంపెనీలకు ఇచ్చిన ప్రభుత్వ భూములలో కేటీఆర్ కు 25% షేర్ ఉంది

500 కోట్ల వాల్యూ చేసే పినిక్స్ జూబ్లీహిల్స్ లో,హైటెక్ సిటీలో నీ బామ్మర్ది బినామీ కదా? అని ప్రశ్నించారు.

140 ఏండ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి ఉండటానికి ఇల్లు లేదు

పది ఏండ్లు తెలంగాణ ను దోచుకొని వేల కోట్లు సంపాదించారు

కేటీఆర్ కొత్త బిచ్చగాడిలాగా బయలుదేరాడు గడ్డం పెంచుకొని రాజుకు పుట్టినట్లు అనుకుంటుండు అని ఎద్దేవా చేశారు.

2014 నుండి 2023 వరకు కేటీఆర్ సింగరేణి కార్మికుల సమస్యల మీద మాట్లాడినవా?

హరీష్ మట్లాడిండా?

సింగరేణి కార్మికులతో మాట్లాడుతా అంటే పోలీసుల తో హుక్కు పాదం మోపింది వాస్తవం కాదా?

మీరు నిర్బంధం పెట్టిన మాట వాస్తవం కాదా?

పది సవత్సరాలు సింగరేణి లో పది వేల కోట్లు దోచుకుంది వాస్తవం కాదా?

కేటీఆర్ నీ డాటా మొత్తం నా దగ్గర ఉంది, మీదొర కుటుంబ చరిత్ర మొత్తం తెలుసు

సీఎం రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టి నిన్న కేటీఆర్ మీటింగ్ పెట్టాడు,లేకుంటే నీకు ఆ పరిస్థితి ఉండేది కాదన్నారు.

కేటీఆర్ పాలేరు క్రిశాంక్ మెడికవర్ ఆసుపత్రి గురించి మాట్లాడుతుండు

2014 మెడికవర్ ఇనాగురేషన్ కేసీఆర్ చేశారు

2023లో హరీష్ రావు,కిషన్ రెడ్డి కూడా ప్రారంభించాడు

కేటీఆర్ ఎన్ని చెప్పినా తెలంగాణ ప్రజలు నమ్మరు

నిన్ను తన్ని తరిమి మేయడం ఖాయం కేటీఆర్ అని గజ్జెలు కాంతం హెచ్చరించారు

కేటీఆర్, హరీష్ రావు మీద తమ ప్రభుత్వం ఖచ్చితంగా చర్యలు తీసుకుంతుందన్నారు.

# రాహుల్ గాంధీ నిజంగానే పప్పు గాంధీ

### రాహుల్ గాంధీ భారత పౌరుడు కాదు...ఇటలీ పౌరుడు. ఓటు చోరీ చేస్తే..అన్ని రాష్ట్రాల్లో బీజేపీ ఎందుకు గెలవలేదు బీజె వై ఎంరాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుండె..



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**
హైద్రాబాద్ అక్టోబర్ 16:రాహుల్ గాంధీ నిజంగానే పప్పు గాంధీ అనిబీజె వై ఎంరాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుండె. ఎద్దేవా చేశారు.శు క్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత పౌరుడు కాదు...ఇటలీ పౌరుడు అని అన్నారు

ఓటు చోరీ చేస్తే..అన్ని రాష్ట్రాల్లో బీజేపీ ఎందుకు గెలవలేదని ప్రశ్నించారు.

జ్ఞానేష్ కుమార్ కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ కాకముందు బీజేపీ గెలవలేదా ..?

12 ఏళ్ల నుండి అందరినీ ఏకతాటిపైకి తెచ్చిన వ్యక్తి మోడీ..

అలాంటి మోడీ పై కాంగ్రెస్ మాట్లాడుతుందాని విమర్శించారు.

మీలాగా స్కాం లు అవినీతి దందాలు చేసే పార్టీ బీజేపీ కాదు..

గూట్లో రాయి తీయలేనివాడు ఏట్ల రాయి తీయడానికి పోయినట్టుంది.. రేవంత్ రెడ్డి డిల్లీ టూర్..

నిరుద్యోగ యువతను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ..

మేము అధికారంలోకి వచ్చిన వెంటనే మీ సమస్యలు తీరుస్తాం అని సరూర్ నగర్ లో చెప్పారు గాంధీ కుటుంబం..

ప్రియాంక గాంధీ ఆమె ఇంట్లో నుండి తెచ్చినట్టే మాట్లాడారు..

సీఎం మంత్రులు అందరూ పోయి దిల్లీలో ధర్నా చేయడానికి సిగ్గు ఉండాలని విమర్శించారు.

రాహుల్ గాంధీ హైద్రాబాద్ వస్తె యువత చెప్పుల దండ వేస్తారు..

రాహుల్ గాంధీ దిల్లీలో ధర్నాలు కాదు ఇక్కడికి వచ్చి మాట్లాడు..

తెలంగాణ లో ఉన్న మీ ప్రభుత్వాన్ని ప్రశ్నించు...ద్వంద వైఖరి మానండి అని హితవు పలికారు.

ఎంఎల్సీ ఎన్నికలకు వెళ్లే ముందు మీ హామీలు గురించి చెప్పండి..

మీరు ఇచ్చిన హామీలు అమలు అయ్యేదాకా..దీజేవీ పోరాటం చేస్తుందన్నారు.

రేపు అన్ని జిల్లా కేంద్రాల్లో, హైద్రాబాద్ లో గన్ పార్క్ దగ్గర నిరసన చేస్తాం..

దసరా తర్వాత..అర్థ నగ్న ప్రదర్శన, బిక్షాటన అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## స్థానిక పోరుకు సిద్ధమవుతున్న నాయకులు.

హోళగుంద, స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం నగర మోగింది మండలంలో 14 ఎంపీటీసీ,ఒక జడ్పిటిసి,17 గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేసింది.దీంతో స్థానిక పోరుకు ఆశావహులు సిద్ధపడుతున్నారు.మండల మొత్తంగా 44134 ఓటర్లు ఉండగా,ఇందులో పురుషులు 22059,మహిళలు 22059,ఇతరులు 16 మంది ఉన్నారు.కుల ప్రతిపాదికన ఎస్టీ 1425,ఎస్సీ 7146,బిసి 32461,ఇతరులు 3102 మంది చొప్పున ఓటర్లు ఉన్నట్లు ఎంపీడీఓ సయ్యద్ ఉమర్ తెలిపారు.ముఖ్యంగా మండల వ్యాప్తంగా 14 ఎంపీటీసీ స్థానాలు ఉండగా ఇందులో గేజ్జెహల్లి బిసి మహిళ,వందవాగలి బిసి,ఇంగల్దహాల్ అన్రిజర్వుడ్ మహిళ,హెబ్బటం అన్రిజర్వుడ్,మార్లమడికి అన్రిజర్వుడ్,హోళగుంద 1 అన్రిజర్వుడ్ మహిళ,హోళగుంద 2 బిసి,హోళగుంద 3 ఎస్టీ,హోళగుంద 4 అన్రిజర్వుడ్ మహిళ,చిన్నహ్యాట ఎస్సీ మహిళ,ఎల్లార్తి ఎస్సీ,లింగంపల్లి అన్రిజర్వుడ్,నేరనికి అన్రిజర్వుడ్ మహిళ,సులువాయి బిసి మహిళగా రిజర్వేషన్ అయ్యింది.మరియు జడ్పిటిసి,ఎంపీపీ స్థానాలకు జనరల్ కు కేటాయించారు.అదేవిధంగా 14 ఎంపీటీసీ స్థానాల పరిధిలో 49 పోలింగ్ కేంద్రాల్లో నవంబర్ 3న ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి.నవంబర్ 5న ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్ జరగనుంది.ఇదిలా ఉండగా మండలంలో 17 గ్రామ పంచాయతీలకు కూడా రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి.ఇందులో హోళగుంద ఎస్టీ,చిన్నహ్యాట అన్రిజర్వుడ్ మహిళ,గజ్జేహళ్లి అన్రిజర్వుడ్,హెబ్బటం అన్రిజర్వుడ్ మహిళ, హోన్నూరు ఎస్సీ మహిళ,ఇంగల్దహాల్ ఎస్టీ,కొగిలతోట బిసి మహిళ,లింగంపల్లి అన్రిజర్వుడ్,ఎండి హళ్లి ఎస్సీ మహిళ,మార్లమడికి అన్రిజర్వుడ్,నేరణికి బిసి,నేరణికి తండా అన్రిజర్వుడ్,పెద్దగోనేహళ్ అన్రిజర్వుడ్ మహిళ, సమ్మతగేరీ బిసి,సులువాయి అన్రిజర్వుడ్ మహిళ,వందవాగలి అన్రిజర్వుడ్,ఎల్లార్తి బిసి మహిళకు కేటాయించినట్లు అధికారులు వెల్లడించారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం.

## నర్సాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి....









**మెదక్ జిల్లా కొల్చారం మండలం (ప్రజాబలం):** ప్రతినిధి.మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని చిన్న ఘనపూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో ఘనపూర్ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన నూతనంగా నిర్మించిన రెండు ఇందిరమ్మ ఇండ్లను మరియు ఆవుల రాజిరెడ్డి సొంత నిధులతో మంజూరైన ప్రయాణ ప్రాంగణాన్ని సీసీ రోడ్డు పనులను ముఖ్యఅతిథిగా నర్సాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి విచ్చేసి ఘనంగా కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేసుకుని అవకాశం లభిస్తుందన్నారు సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ఈ పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు సొంత ఇంటికాడ నెరవేరడంతో కుటుంబాలలో ఆనందాన్ని వ్యక్తం చేశారు గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంతో పేద కుటుంబాలకు భద్రతతో కూడి నివాసం లభించడంతో పాటు వారి జీవన ప్రమాణాలు మెరుగుపడినందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అప్పాజీపల్లి సర్పంచ్ గజిని వెంకట్ గౌడ్ రాంపూర్ సర్పంచ్ నెల్లి రాజు నాయిని జలాల్పూర్ సర్పంచ్ దేవి సింగ్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గోవర్ధన్ మాజీ సర్పంచులు పాండు శ్రీనివాస్ మండలంలోని కాంగ్రెస్ వివిధ గ్రామాల అధ్యక్షులు నాయిని లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గంగ స్వామి ప్రభాకర్ యేసు రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ కు అబ్దుల్ కలాం లైఫ్ సేవర్ అవార్డు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 16** ములుగు భారత మాజీ రాష్ట్రపతి, దివంగత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని శుక్రవారం హనుమకొండలోని రెడ్ క్రాస్ భవనంలో ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్ మరియు యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణలోని వివిధ జిల్లాలకు చెందిన సమాజ సేవకులకు, ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏటూరునాగారంకు చెందిన హనుమకొండ జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న సామాజిక సేవకుడు, బ్లడ్ డోనర్ మరియు మోటివేటర్ గజ్జెల సుమన్ ఏపీజే అబ్దుల్ కలాం లైఫ్ సేవర్ అవార్డు-2026 అందుకున్నారు. ఈ అవార్డును అబ్దుల్ కలాం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆనంద్ దేవనూరి, సహవ్యవస్థాపకుడు జమ్ముల వీరారెడ్డి, గౌరవ సలహాదారుడు సాధు నరసింహారెడ్డి, గెజిటెడ్ అధికారుల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, హనుమకొండ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ డీటీఓ ఆకవరం శ్రీనివాస్ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, డాక్టర్ జగదీష్ బాబు, సామాజికవేత్తలు పెద్ది వెంకటనారాయణ గౌడ్, పెద్ది ఆంజనేయులు గార్లచే అందుకోవడం జరిగింది. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తూనే ఇప్పటివరకు 20 సార్లు రక్తదానం చేయడంతో పాటు గత కొన్ని సంవత్సరాలుగా ఎంతోమందికి రక్తదానం మీద అవగాహన కల్పించడం, వారిచే రక్తదానం చేయించడం జరిగింది. అదేవిధంగా అనేక అనాధశ్రమాలు, వృద్ధాశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కరోనాకాలంలో ఫుట్ పాత్ మీద, రోడ్లపై ఉన్న అనాధలకు మరియు వృద్ధులకు ఆహార ప్యాకెట్లు పంచడం జరిగింది. ఎంతోమంది పేదవారికి నిత్యవసర సరుకులు దాతల సహకారంతో అందించడం జరిగింది. అదేవిధంగా ఆసుపత్రిలో ఉన్న పేషంట్ లకు, ఆపదలో ఉన్నవారికి మరియు నిరుపేద విద్యార్థులకు దాతల సహకారంతో ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ విధంగా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించి రోటరీ క్లబ్ నేషనల్ బిల్డర్ అవార్డుతో పాటు పలు సంస్థల నుండి పురస్కారాలు అందుకున్నారు. అనంతరం తలసేమియా చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని 21వ సారి రక్తదానం చేయడం జరిగింది జరిగింది.

ఈ సందర్భంగా గజ్జెల సుమన్ ను ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు, సన్నిహితులు అభినందించడం జరిగింది.

## నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులకు బీఆర్ఎస్ సంఘీభావం

వికారాబాద్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న ఎన్ హెచ్ ఎం నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులకు బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రత్ పటేల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని వారు కోరారు కరోనా లాంటి కష్ట సమయాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ప్రాణాలను పననీగా పెట్టి వారు ఉద్యోగం చేశారని వారితో పాటు ఉద్యోగం చేస్తున్న ఇతర ఉద్యోగులకు లక్షల రూపాయల జీతం ఇచ్చి అదే పని చేస్తున్న ఉద్యోగులకు అందులో పదో వంతు కూడా వీరికి ఇవ్వకపోవడం చాలా బాధాకరమని ప్రభుత్వం వారిని వెంటనే గుర్తించి వారికి సరైన పనికి సరైన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగి మాట్లాడుతూ తమకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన టిఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు మా న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## వార్తలు ఉచితంగా కావాలి.. ప్రకటనలు ఇవ్వాలంటే ముఖం చాటేస్తారా



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 16 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా** :జర్నలిస్టుల వార్తలతో రాజకీయ ప్రచారం, ప్రకటనల దగ్గర మాత్రం చేతులెత్తేస్తారా?ఏడాది పొడవునా రాజకీయ నాయకుల కార్య క్రమాలు, సమావేశలు,పర్యటనలు,ప్రకటనలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జర్నలిస్టులు వార్తలు రాస్తూనే ఉంటారు,ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా తమవృత్తిలో భాగంగా రాజకీయ నాయకులకు ప్రచారం కల్పిస్తుంటారు.కానీ ఏడాదికి రెండుసార్లు వచ్చే దసరా, నూతన సంవత్సర క్యాలెండర్ ప్రకటనల, విషయంలో మాత్రం కొందరు రాజకీయ నాయకులు ముఖం చాటేయడం ఎంతవరకు సమంజసం?వార్తలు కావాలంటే గుర్తొస్తారు, ప్రకటనలు అడిగితే కనిపించరా?జర్నలిస్టులు ప్రకటనలకోసం కార్యాలయాలకు వస్తే కనీస స్పందన కూడా ఇవ్వకపోవడం, ప్రకటనల విషయంలోతప్పించుకోవడం, ఏశీత వరకున్యాయం? ప్రజా ప్రతినిధులుగా ఉన్నవారు తమ హోదాకు తగిన విధంగా వ్యవహరించాల్సిన అవసరం లేదా?మీరు ఏ పార్టీలో ఉన్నా, ఏ పదవిలోఉన్నా,మీకార్యక్రమాల నుప్రజలకుచేరవేయడంలోజర్నలిస్టుల పాత్రనువిస్మరించకండి. రాజకీయనాయకుల కార్యక్రమాలకు ప్రచారం కల్పించడం జర్నలిస్టుల వృత్తిలో భాగమే. అదేసమయంలో పత్రికలనిర్వహణకు, జర్నలిస్టుల, వృత్తిపరమైన అవసరాలకు ,ప్రకటనలుకూడాఎంతోతోడ్పడతాయి,జర్నలిస్టుమిత్రులకు ఒక విజ్ఞప్తి ,ప్రకటనల కోసం వెళ్లినప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించే నాయకుల విషయంలోసంఘటితంగా, వృత్తి గౌరవాన్ని కాపాడుకునేలా నిర్ణయం తీసుకోండి,ప్రకటనలు ఇవ్వకుండా తప్పించుకునే వారి వార్తలకు ప్రచారం కల్పించే విషయంలో మీసంఘం విధానాల ప్రకారం సమిష్టిగా చర్చించండి,వార్తల విషయంలో వృత్తి ప్రమాణాలను పాటిస్తూనే, ప్రకటనల విషయంలోనూ పరస్పర గౌరవం ఉండేలా కృషిచేయండి,గుర్తుంచుకోండి, జర్నలిస్టులు ఎవరికీ వ్యతిరేకం కాదు,అలాగే ఎవరి ప్రచారానికీ బానిసలు కాదు,ప్రజాప్రతినిధుల కార్యక్రమాలకు వార్తా ప్రాధాన్యం ఉంటే ప్రచురించడం వృత్తి ధర్మం,అదే సమయంలో జర్నలిస్టుల,కృషిని గుర్తించి, ప్రకటనలవిషయంలోనూనాయంగా స్పందించడంప్రజాప్రతినిధుల బాధ్యత .వార్తలు ఉచితంగా రాయించుకోవడం మాత్రమే కాదు, జర్నలిస్టుల వృత్తిని గౌరవించడం కూడా నేర్చుకోండి

## హస్తినలో పరిమళించిన తెలంగాణ పూల పండుగ తెలంగాణ భవన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు






న్యూఢిల్లీ, అక్టోబర్ 16, 2026: న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో బతుకమ్మ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. గౌరీపూజతో ప్రారంభమైన ఈ వేడుకల్లో తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్, స్పెషల్ సెక్రటరీ శ్రీ అద్వైత్ కుమార్ సింగ్, ఐఏఎస్ పాల్గొన్నారు. ఢిల్లీలోని వివిధ ప్రాంతాల నుంచి తెలంగాణవాసులు తరలివచ్చి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, మహిళల ఆటపాటలతో భవన్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.

ఈ సందర్భంగా అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, పల్లె జీవనం, ప్రకృతి పట్ల మనకున్న ప్రేమను బతుకమ్మ పండుగ ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. అందరూ ఒకచోట చేరి, పాటలు పాడుతూ ఆనందాన్ని పంచుకోవడం ఈ పండుగ ప్రత్యేకత అని అన్నారు. ఢిల్లీలో ఉన్నప్పటికీ ఇటువంటి వేడుకలు తెలంగాణతో మన అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. పూలను సేకరించడం నుంచి బతుకమ్మలను అందంగా పేర్చడం వరకు మహిళలు ఎంతో శ్రద్ధ చూపుతారని, తమ ఆటపాటలతో పండుగకు జీవం పోస్తారని అన్నారు. అందమైన బతుకమ్మలను తీసుకువచ్చి వేడుకల్లో పాల్గొన్న మహిళలను అభినందించారు. పిల్లలకు మన పండుగలు, పాటలు, ఆచారాలను పరిచయం చేయడం ద్వారా సంస్కృతిని తరువాతి తరాలకు అందించాలని సూచించారు.

మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి, సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. తెలంగాణ భవన్ అధికారులు, సిబ్బంది వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ప్రసాద వితరణ జరిగింది.

## కుక్కల దాడిలో చిన్నారికి గాయాలు





**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 16 కన్నాయిగూడెం** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలోని ముప్పన్ పల్లి గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన కాలనీలో దసరా సెలవులకు అమ్మమ్మ గారి ఇంటికి వచ్చిన కోడెపాక సుకన్య ప్రశాంతతల కుమార్తె ప్రణవి నాలుగు సంవత్సరాలు ఇంటి బయట ఆడుకుంటుండగా విధి కుక్కలు చిన్నారిపై దాడి చేసి మెడ భాగంలో గాయపరిచాయి దీనితో అమ్మాయి ఏడుస్తూ ఉండడంతో ఇంట్లో ఉన్నవారు ఒక్కసారిగా బయటికి వచ్చి చూసేసరికి విధికుక్కలు అమ్మాయిపై పడి దాడి చేస్తుండగా అక్కడ చేరుకున్న కుటుంబ సభ్యులు కుక్కలపై అరవడంతో వెంటనే అక్కడ నుంచి పారిపోయాయి దీనితో అమ్మాయిని హుటాహుటిన 108 కాల్ చేసి ఏటూరునాగారం ఏరియా ఆసుపత్రికి తరలించారు ఇక్కడ అమ్మాయిని పరీక్షించిన డాక్టర్ రాకేష్ మెరుగైన వైద్యం కోసం ములుగు రిఫర్ చేశారు ప్రస్తుతానికి అమ్మాయి పరిస్థితి బాగానే ఉందని వైద్యులు తెలియజేశారు కుటుంబ సభ్యులు ఇలాంటి సమస్యలు మరియు పిల్లలకు జరగకుండా ప్రభుత్వం వెంటనే విధి కుక్కలను దూరం చేయాలని ప్రభుత్వాన్ని స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి కోరారు

## మూలా నక్షత్రం సందర్భంగా శ్రీ సరస్వతి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ వాసవాంబ

ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారిశాలలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి మూలా నక్షత్రం సందర్భంగా శ్రీ సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఉత్సవ మూర్తిని శ్రీ సరస్వతీదేవిగా అలంకరించి అలంకార మండపంలో కొలువు తీర్చి పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉభయ దారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి అలంకారాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవిశెట్టి హరీష్ బాబు, సభ్యులు పాల్గొన్నారు. ఆళ్లగడ్డలో వైభవంగా బిందెసేవ ఉత్సవం... ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారి శాలలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి బిందెసేవ ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మూలా నక్షత్రం సందర్భంగా శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని కలశం లోకి ఆవాహన చేసి వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.

# ధన మహాలక్ష్మి గా వెలిసిన అమ్మవారు

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 15 ఏటూరు నాగారం** శరన్నవరాత్రులలో భాగంగా ఆరవ రోజు శుక్రవారం ధనలక్ష్మి మాతగా ప్రత్యక్షమైన అమ్మవారు ఏటూరునాగారం ప్రసిద్ధ సీతారామ చంద్రుల ఆలయంలో ఏర్పాటు చేసిన శరన్నవరాత్రులలో భాగంగా ఆరవ రోజు చిల్లర నాణేలతో పాటు ముద్రించబడిన 500 నోట్లు 100 రూపాయలు 50 పదులు నానా విధాల కరెన్సీ తో ఈరోజు అమ్మవారిని అలంకరించారు శుక్రవారం కావడంతో లక్ష్మీమాత భక్తులందరినీ ధనలక్ష్మి ప్రసాదించే విధంగా దర్శనమిచ్చారు దీనితో భక్తులు తల్లిని చూడడానికి రెండు కళ్ళు చాలలేదు భక్తులు పరవశంతో అమ్మవారిని నామాలతో స్మరించుకుంటూ తల్లికి పూజలు అందజేశారు

రామాలయ కమిటీ సభ్యులు ఎల్లవేళల అమ్మవారికి అలంకరించిన కరెన్సీ భద్రత కోసం నిఘా ఏర్పాటు చేస్తూ తల్లిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు అన్ని విధాలుగా ఏర్పాట్లను చేసి భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు

# జాతీయ ఆరోగ్య మిషన్ లో పనిచేస్తున్న ఎన్ హెచ్ ఎం. ఉద్యోగులు

## సమస్యలు పరిష్కరించాలని డి సి హెచ్ కి వినతి పత్రం సమర్పించిన ఉద్యోగులు

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 16 ఏటూరు నాగారం** జాతీయ ఆరోగ్య మిషన్ 20 సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని ఈ నెల 13 నుంచి 20 వరకు నిరవధిక సమ్మె కార్యక్రమాలు ఉపందుకున్నాయి



సమ్మె 4వ రోజు కావడంతో ఎన్ హెచ్ ఎం లో పనిచేస్తున్న ఉద్యోగులందరూ సమ్మెకు హాజరై సమ్మెకు ప్రాణం పోశారు దీనితో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె విరమించేది లేదని వారు అన్నారు భారతదేశంలో ఉన్న ఏడు రాష్ట్రాలలో జాతీయ ఆరోగ్య మిషన్ లో విధులు నిర్వహించిన ఉద్యోగులందర్నీ ఆయా రాష్ట్రాలు పర్మినెంట్ తో పాటు ఉద్యోగ భద్రత హెల్త్ కార్డులు ఏర్పాటు చేసి ఉద్యోగులను ఆదుకున్నారు అలాగే తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం కూడా ఎన్ హెచ్ ఎం లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ పర్మినెంట్ చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని మహిళలకు 180 రోజులు సెలవు దినంతో పాటు వేతనాలు అంజలి చేయాలని వారు అన్నారు 60వ జీవ ప్రకారము పెరిగిన జీతాలను వెంటనే విడుదల చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ విజయ్ డి వో సంతోష్ డాక్టర్ ప్రవీణ్ గంగాభవాని సుమలత సౌజన్య శ్వేత స్వప్న సృజన సంధ్య మానస తదితరులు పాల్గొన్నారు



# ములుగులో నూతన బార్ అండ్ రెస్టారెంట్ కేటాయింపు ప్రక్రియ పూర్తి

## ::జిల్లా కలెక్టర్ బోర్థడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 16 కలెక్టరేట్**శుక్రవారం ములుగు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో లక్కీ డ్రా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 41 బార్ల ఏర్పాటుకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయగా, అందులో ములుగు మున్సిపాలిటీ పరిధిలో ఒక బార్‌కు అవకాశం కల్పించారు. దీనికి సంబంధించి సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 12 వరకు దరఖాస్తులు స్వీకరించగా, మొత్తం 376 దరఖాస్తులు అందాయి.



వీటికి నిర్వహించిన లక్కీ డ్రాలో 349 టోకెన్ నంబరు గల దరఖాస్తుదారుడు బార్ అండ్ రెస్టారెంట్ కేటాయింపునకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ సంస్థలపై రాజకీయ విమర్శలు తగవు... ఎబివిపి

హైదరాబాద్... రాజ్యాంగబద్ధ సంస్థలు, న్యాయవ్యవస్థపై కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను ఏబీవీపీ ఉస్మానియా యూనివర్సిటీ శాఖ నాయకులు ఖండించారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఈ మేరకు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రాజ్యాంగబద్ధ సంస్థలు, స్వతంత్ర న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్యానికి వెన్నెముక వంటివని పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం వాటిపై నిరాధార ఆరోపణలు చేయడం వల్ల ప్రజల్లో అపోహలు ఏర్పడటంతోపాటు వ్యవస్థలపై విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉందన్నారు. ఓటర్ల జాబితాల పారదర్శకత, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో నమ్మకం పెంపొందించేందుకు వాస్తవాల ఆధారంగా చర్చ జరగాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై అభ్యంతరాలు ఉంటే రాజ్యాంగబద్ధమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్యంలో విమర్శలకు, భిన్నాభిప్రాయాలకు స్థానం ఉందని, అయితే రాజ్యాంగ వ్యవస్థలపై ప్రజల్లో అపనమ్మకం కలిగించేలా వ్యవహరించడం బాధ్యతాయుత రాజకీయాలకు విరుద్ధమని పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని, ప్రజాస్వామ్య విలువలను, న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విద్యార్థులు వాస్తవాలను పరిశీలించి, ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని పిలుపునిచ్చారు.

# రాష్ట్రవ్యాప్త ఎన్ హెచ్ ఎం జాక్ నిరవధిక సమ్మె నాలుగవ రోజు




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 16 ములుగు** ములుగు జిల్లా మండల కేంద్రంలోని గాంధీ చౌక్ దగ్గర నాలుగవ రోజు నిరవధికసమ్మె లో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు మద్దతుగా సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మండల అధ్యక్షులు శ్రీనాథ్ ,ఐ ఎన్ టి యు సి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సంపత్ గారు, ములుగు జిల్లా ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు జాయింట్ సెక్రెటరీ సురేష్ బాబు మరియు ఏఐటీయూసీ ముత్యాల రాజు శిబిరంలోని ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మద్దతు తెలుపుతూ మాట్లాడడం జరిగింది ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలు న్యాయపరమైనవని ఇవి తప్పకుండా ప్రభుత్వం తీర్చాలని కోవిడ్ నుంచి ప్రతి కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల పాత్ర ఎంతో ఉంది వారి డిమాండ్లను ఉద్యోగులందని రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# బీజేపీ కిసాన్ మోర్చా అధ్యర్యంలో సబ్ స్టేషన్ ముట్టడి



**ములుగు జిల్లాప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 16 ములుగు**అక్టోబర్ 16 శుక్రవారం రోజున ములుగు జిల్లా కేంద్రం లో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత ఆధ్వర్యంలో ములుగు జిల్లా విధ్యుత్ సబ్ స్టేషన్ ను బీజేపీ నాయకులు ముట్టడి చెయ్యడం జరిగింది ఈ సబ్ స్టేషన్ ముట్టడి కార్యక్రమం కు జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు సిరికొండ బలరాం ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం కోసం రైతులను నమ్మించడానికి వరంగల్ డిక్లరేషన్ పేరుతో రైతులకు 24గంటల నాణ్యతమైన విద్యుత్ ఇస్తామని చెప్పి ఇప్పుడు కనీసం 12గంటలు కూడా విద్యుత్ ఇవ్వడం లేదాని అన్నారు అదేవిదంగా ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రైతులకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యని వెడల ప్రజల పక్షాన బీజేపీ పోరాటం చెయ్యక తప్పదాని అన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ ఉపాధ్యక్షులు భర్తపురం నరేష్ జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు దండి వెంకటేశ్వర్లు యువమోర్చ జిల్లా అధ్యక్షులు మాదరి శ్రీకాంత్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పళ్ళ బుచ్చయ్య బీజేపీ మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు వెల్దండి వెంకన్న బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ములుగు జిల్లా మున్సిపాలిటీ కావడంతో రెస్టారెంట్ బార్కు దరఖాస్తు చేయగా 349 నెంబర్ లక్కీ డ్రా లో నిలిచిన టీ స్టాల్ నిర్వాకుడు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 16 ములుగు** శుక్రవారం ములుగు సమీకృత కార్యాలయంలో నిర్వహించిన రెస్టారెంట్ బార్ దరఖాస్తుల నుంచి లక్కీ డ్రా లు నిర్వహించారు ములుగు జిల్లా మున్సిపాలిటీ కావడంతో ఒక రెస్టారెంట్ బార్ ఏర్పాటు చేయడానికి కసరతులు జరిగాయి దీనితో రెస్టారెంట్ షాపులు దక్కించుకోవడానికి 376 దరఖాస్తులు చేశారు అందులో ఈరోజు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బార్ అండ్ రెస్టారెంట్ లక్కీ డ్రా నిర్వహణలో 349వ నెంబర్ లక్కీ నెంబర్ గా తీశారు దీనితో ఆ నెంబర్ గల వ్యక్తి సంతోషానికి హద్దులు లేకుండా పోయాయి ఆ వ్యక్తి వరంగల్ లో టీ స్టాల్ నడుపుకుంటూ జీవనం గడుపుతున్న తరుణంలో ఒక చిన్ని ఆశ అతనిలో రేకిత్తింది దానితో రెస్టారెంట్ బార్కు దరఖాస్తు చేయాలని ఆలోచనతో ఈరోజు 376 మందిలో నుంచి 349 నెంబరు విచేతగా నిలవడంతో ఆయన సంతోషానికి హద్దులు లేకుండా పోయాయి దీనితో అతన్ని సంబంధిత అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో తనిఖీలు

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి..



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 16 మంగపేట**మంగపేట: మంగపేట మండలం చుంచుపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో సందర్శించి, అక్కడి వైద్య సేవలు, పారిశుద్ధ్య పరిస్థితులు, మందుల నిల్వలను పరిశీలించారు.

అనంతరం ఆరోగ్య కేంద్రంలోని మందుల నిల్వలు, రిజిస్టర్లు, వ్యాక్సిన్ల నిల్వ కోసం ఏర్పాటు చేసిన రిఫ్రిజిరేటర్ తదితర అంశాలను పరిశీలించి, వాటి నిర్వహణకు సంబంధించిన వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు, ఆరోగ్య కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని పీఓ సూచించారు.

## పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తా గంపల శివ

## మండల అధికార ప్రతినిధి గా గంపల శివ

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 16 ఏటూరు నాగారం**ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా ఎన్నికైన గంపల శివ తనపై నమ్మకం ఉంచి పార్టీ మండల కమిటీలో కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, నాయకులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ--శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్కకు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు తనపై చూపిన అభిమానానికి, నమ్మకానికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

పార్టీ అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తా

కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అప్పగించిన అధికార ప్రతినిధి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని గంపల శివ స్పష్టం చేశారు. పార్టీ విధానాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు, పార్టీ అభిప్రాయాలను ప్రజలకు స్పష్టంగా వివరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తానని పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం, ప్రజల సమస్యలను సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లడం తన ప్రధాన ప్రాధాన్యతలుగా ఉంటాయని తెలిపారు.

ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని గంపల శివ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు. పార్టీ నాయకత్వం సూచనలు, సలహాలను పాటిస్తూ, కార్యకర్తలకు తగిన గుర్తింపు కల్పించేలా సమన్వయంతో పనిచేస్తానని అన్నారు.

కాంగ్రెస్ కుటుంబానికి కృతజ్ఞతలు

తనకు ఈ బాధ్యతను అప్పగించిన ప్రతి నాయకుడి నమ్మకాన్ని గౌరవిస్తూ, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని గంపల శివ తెలిపారు. తన నియామకం మరింత బాధ్యతను పెంచిందని, రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ విజయానికి, ప్రజల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

తనపై నమ్మకం ఉంచిన మంత్రి సీతక్క, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌తో పాటు పార్టీ నాయకత్వానికి మరోసారి కృతజ్ఞతలు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతమే తన ప్రధాన లక్ష్యమని గంపల శివ పేర్కొన్నారు.

## జహీరాబాద్‌లో వైభవంగా బతుకమ్మ వేడుకలు

### రంగురంగుల పూలతో బతుకమ్మ పేర్చి

### ఉత్సాహంగా ఆటపాటలు

**జహీరాబాద్, అక్టోబర్ 16 ప్రజాబలం ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో శుక్రవారం మహిళలు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. వివిధ రకాల పూలతో ఆకర్షణీయంగా బతుకమ్మలను అలంకరించి సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మ చుట్టూ చేరి ఉత్సాహంగా ఆడుతూ, పాడుతూ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని కార్యాలయ ప్రాంగణంలో



పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ పాటలు పాడుతూ సందడి చేశారు. పూల పండుగ విశిష్టతను చాటుతూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ ప్రవీణ్ కుమార్, ఏఈలు మమత, మౌనిక, మీనా, సాయి ప్రణీత్‌తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కరెంట్ కోతలతో రైతుల కన్నీళ్లు

### కాంగ్రెస్ ప్రభుత్వంపై మాణిక్‌రావు ధ్వజం

### రైతులకు తక్షణ సాయం అందించాలి..

### లేదంటే బీఆర్ఎస్ పోరాటం

**జహీరాబాద్, అక్టోబర్ 16 ప్రజాబలం ప్రతినిధి:** వ్యవసాయానికి సక్రమంగా విద్యుత్ సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు విమర్శించారు. అప్రకటిత విద్యుత్ కోతలు, లోవోల్టేజీ సమస్యలతో పంటలు ఎండిపోయే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేశారని, ప్రస్తుతం రోజంతా కలిపినా ఆరు నుంచి ఏడు గంటల కరెంట్ కూడా సక్రమంగా అందడం లేదని ఆరోపించారు. వరి పంట పొట్ట దశలో నీరందకపోతే దిగుబడిపై ప్రభావం పడుతుందని తెలిపారు. లోవోల్టేజీతో మోటార్లు కాలిపోతున్నాయని, బోర్లు, బావుల కింద సాగు చేస్తున్న పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పాలమూరు జిల్లాలో ఒక్క ఎకరానికైనా కొత్తగా సాగునీరు అందించిందా? ఒక్క చెక్‌డ్యామ్ నిర్మించిందా?



ఒక్క చెరువునైనా బాగుచేసిందా? అని ప్రశ్నించారు. నెట్టెంపాడు ప్రాజెక్టు మోటార్లను 24 గంటలకు బదులుగా ఏడు నుంచి ఎనిమిది గంటలే నడుపుతున్నారని, దీంతో చివరి ఆయకట్టుకు నీరందక పంటలు ఎండిపోతున్నాయని ఆరోపించారు. విద్యుత్ కోతలతో నష్టపోతున్న రైతులకు తక్షణ సాయం అందించాలని, కాలిపోయిన మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లకు వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఉత్పత్తి, బొగ్గు నిల్వలు, సరఫరా పరిస్థితులపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందించే కార్యాచరణను గడువుతో ప్రకటించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతుల పక్షాన బీఆర్ఎస్ తరఫున పోరాటం ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, సంజీవ్‌రెడ్డి, నర్సింలు, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బండి మోహన్, కౌన్సిలర్లు దీపక్, జాకీర్, మహిపాల్ యాదవ్, నాయకులు విశ్వేశ్వర్, చంద్రు, కరణ్ తదితరులు పాల్గొన్నారు.



## నేరేడు గుంట గ్రామంలో ఇంటింటికి బతుకమ్మ చీరల పంపిణీ

### సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ యాదవ్ తల్లి వసంత

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 16 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:**అందోల్ మండలం నేరడిగుంట,గ్రామంలో బతుకమ్మ పండుగ పురస్కరించుకొని, ఇంటింటికి బతుకమ్మ చీరలు సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ యాదవ్ తల్లి వసంత,పంపిణీ చేశారు, మహిళలందరూ సుఖ సంతోషాలతో దుర్గమాత ఆశీస్సులు ప్రతి కుటుంబం పైన ఉండాలని ఆయన అన్నారు, అక్క చెల్లెమ్మలకు పేరుపేరునా బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు అని చీరలు పంచుకుంటూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు సాయికిరణ్ యాదవ్ తల్లి వసంత , కిషోర్, సంగమేశ్వర్, దేవరాజ్, మల్లేష్, మాణిక్యం, ఆశయ్య, దీపిక నాగేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.....

## దసరా సెలవుల్లో ఊళ్లకు వెళ్తున్నారా?..

## ఈజాగ్రత్తలుతప్పనిసరి!

### జహీరాబాద్ పోలీసుల కీలక హెచ్చరిక

**జహీరాబాద్, అక్టోబర్ 16 ప్రజాబలం ప్రతినిధి:** దసరా సెలవుల్లో ఇళ్లకు తాళాలు వేసి సొంతూళ్లకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జహీరాబాద్ టౌన్ ఎస్సై ఎన్. లవకుమార్ హెచ్చరించారు. చోరీలను నివారించేందుకు ప్రయాణానికి ముందే ప్రజలు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచిస్తూ శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

ఊళ్లకు వెళ్లేవారు ఇంట్లో నగదు, బంగారం వంటి విలువైన ఆభరణాలను ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని ఎస్సై తెలిపారు. అలాగే, ఇల్లు ఖాళీగా ఉన్న విషయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయవద్దని హెచ్చరించారు. ప్రయాణానికి ముందు నమ్మకమైన ఇరుగుపొరుగు వారికి చెప్పడంతో పాటు, అవసరమైతే టౌన్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. ఇంట్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకుని, డీవీఆర్ కనిపించకుండా రహస్య ప్రదేశంలో ఉంచి ఆన్‌లైన్‌లో పర్యవేక్షించాలని సూచించారు.




ఇల్లు ఖాళీగా లేదన్న భావన కలిగించేలా ఇంటి ముందు న్యూస్‌పేపర్లు, పాలప్యాకెట్లు జమ కాకుండా చూసుకోవాలని, రాత్రి వేళల్లో లైట్లు వెలిగించి ఉంచాలని తెలిపారు. ప్రధాన ద్వారానికి తాళం వేసినా అవి బయటికి కనిపించకుండా కర్టెన్లతో కవర్ చేయాలని, అల్మారాల తాళాలను సురక్షితమైన రహస్య ప్రదేశంలో దాచాలని చెప్పారు. వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్క్ చేసి, ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్ లాక్ వేసుకోవాలని సూచించారు.

దసరా రద్దీలో చోరీలను అడ్డుకునేందుకు పోలీసులు ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పట్టణంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే లిడయల్ 100లి కు లేదా జహీరాబాద్ టౌన్ పోలీసుల వాట్సాప్ నంబర్ లి8712656763లి కు సమాచారం అందించాలని కోరారు.

## గ్రామ ఆడబిడ్డ పెళ్లికి సర్పంచ్ ఆర్థిక అండ

**జహీరాబాద్,అక్టోబర్16 ప్రజా బలం ప్రతినిధి:** గ్రామ ఆడబిడ్డల శుభకార్యాలకు అండగా నిలుస్తూ హుగ్గెల్లీ గ్రామ సర్పంచ్ పట్లోళ్ల విమల శ్రీనివాస్‌రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. హుగ్గెల్లీ గ్రామానికి చెందిన అల్లి సుజాత-రాములు కుమార్తె ప్రసన్న వివాహం సందర్భంగా సర్పంచ్ తరపున 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ ఆర్థిక సాయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి,యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రాజు,వార్డు మెంబర్లు బాల్ రాజ్,సలమాన్, గ్రామ సీనియర్ నాయకులు



నర్సింహులు,ఇసామొద్దిన్,మశ్చందర్,నర్సింహారెడ్డి,లక్ష్మణ్ యాదవ్,రాములు,రవి,సంజీవ్ మరియు తదితరులు కుటుంబ సభ్యులకు అందజేశారు.తమ కుమార్తె వివాహానికి ఆర్థికంగా అండగా నిలిచిన సర్పంచ్ పట్లోళ్ల విమల శ్రీనివాస్‌రెడ్డికి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంతో పాటు గ్రామ ప్రజల శుభకార్యాల్లో సర్పంచ్ అండగా నిలవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కరెంటు సమస్యలతో రైతులకు ఇబ్బందులు

వికారాబాద్ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులకు కరెంటు ఇబ్బందులు లేవని, కాంగ్రెస్ పాలనలో రైతులు విద్యుత్ కష్టాలను ఎదుర్కొంటున్నారని మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ మరియు వికారాబాద్ మాజీ పట్టణ అధ్యక్షులు గోపాల్ విమర్శించారు.వికారాబాద్ పట్టణంలోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు వ్యవసాయ అవసరాలకు విద్యుత్ సరఫరా చేశామని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు కరెంటు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. వ్యవసాయ పనులకు ఆటంకం కలగకుండా రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గాంధీ ఆసుపత్రి లో ఘనంగావిజయ దశమి వేడుకలు

సికింద్రాబాద్. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయ దశమి పండుగ అని గాంధీ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. ఉషారాణి తెలిపారు. విజయదశమి వేడుకల్ని పురస్కరించుకుని నేడు ?గాంధీ ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ విభాగంలో ఘనంగా జరిగిన వేడుకలు ల పూజా కార్యక్రమాల్లో సూపరింటెండెంట్ డా. ఉషారాణి, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. సునీల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులందరూ త్వరగా కోలుకుని పరిపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని, సమాజంలో ప్రతీ ఒక్కరికీ సకల సంపదలు, సౌభాగ్యం చేకూరాలని ఆ భగవంతుడిని వేడుకున్నట్లు చెప్పారు. ఆసుపత్రి వైద్యులకు, నర్సింగ్ వర్గానికి, పారామెడికల్ సిబ్బందికి, రోగులకు, వారి బంధువులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గాంధీ ఆవరణలో ఘనంగా జరిగిన బతుకమ్మ సంబరాలలో వైద్యులు, నర్సులు, పరిపాలనా విభాగం సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మర్పల్లి బి ఆర్ ఎస్ ప్రభుత్వహయాంలో నిర్మించిన డబ్బులు బెడ్రూమ్స్ వెంటనే నిరుపేదలకు ఇవ్వాలి మండల బిఆర్ఎస్ నాయకులు



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 16(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి మండలంలో కెసిఆర్ గారి ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబల్ బెదురూమ్ ఇండ్లు దాదాపుగా 150 మంది నిరు పేదలకు ఇవ్వాల్సిన ఇండ్లను చిన్న చిన్న మైనర్ పనులు చేసి వెంటనే నిరుపేదలకు ఇచ్చే కార్యక్రమం ప్రారంభించాలని మండల బి ఆర్ ఎస్ పార్టీ పక్షాన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించి ప్రభుత్వాన్ని ప్రభుత్వ అధికారులకు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదల గురించి అనేక సంక్షేమ పథకాలు అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు నిర్వీర్యంగా అందించడం జరిగింది. అదేవిధంగా డబుల్ బెడ్రూమ్స్ కూడా నిరుపేదల కల నిజం చేయాలని నాణ్యమైన దృఢమైన సంకల్పంతో డబుల్ బెడ్రూమ్స్ నిర్మించడం జరిగింది చిన్నచిన్న మైనర్ రిపేర్ ని పూర్తి చేసి అర్హులైన అభ్యర్థులకు నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్స్ వెంటనే పంపిణీ చేయాలని బి ఆర్ ఎస్ నాయకులు ప్రభుత్వానికి తెలియపరుస్తున్నాము అని తెలిపారు కార్యక్రమంలో మండల మాజీ పార్టీ అధ్యక్షులు రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, మాజీవైస్ ప్రెసిడెంట్ డి అశోక్, రమేష్ మిత్ర, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు పడమటి శ్రీనివాస్, టౌన్ ప్రెసిడెంట్ గఫర్, మాజీ కోపరేట్ డైరెక్టర్ సోహిల్ షరీఫ్, యాదయ్య, మరియువివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలువివిధ గ్రామాల నాయకులు పెద్దలు కార్యక్రమంలో పాల్గొని వెంటనే నిరుపేదలకు డబుల్ బెడ్రూమ్స్ పంపిణీ చేయాలని తెలిపారు

# మర్పల్లి కరెంటు అధికారుల నిర్లక్ష్యం స్పందించని ప్రభుత్వం ఎండిన పంటలు చూసి ఏడుస్తున్న రైతు ను ప్రభుత్వం ఆదుకోవాలి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 16 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి ఎంసీఏశీ ఫంక్షన్ హాల్ లో బి ఆర్ ఎస్ మర్పల్లి మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్మీట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ప్రెస్ మీట్ సమావేశంలో నిర్లక్ష్య ధోరణి వహిస్తున్న కరెంటు అధికారులు పట్టించుకోని ప్రభుత్వం సతమతమవుతూ విలపిస్తున్న రైతు ఇష్టారాజ్యంగా కరెంటు కోతలు రైతులు తీవ్ర



ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు కరెంటు కోతపై వెంటనే ప్రభుత్వం స్పందించి వ్యవసాయానికి సరిపడు నాణ్యమైన కరెంటు రైతులకు అందించాలని బి ఆర్ఎస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు గతంలో కెసిఆర్ ప్రభుత్వంలో 24 గంటలు కరెంటు అందించిన ఘనత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం దేనిని తెలిపారు ఈ సంవత్సరం వర్షధార పంటలు పూర్తిస్థాయిలో ఎండిపోయాయని తెలిపారు బోరు బావుల దగ్గరకి వెళ్లి స్టార్టర్ వేయగానే కరెంటు అంతరాయం బి ఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో గాలులు వీచలేదా అప్పుడు పోనీ రెంట్ ఇప్పుడు ఎందుకు పోతుందని నాయకులు ప్రభుత్వాన్ని విమర్శించారు కెసిఆర్ పాలనలో రైతుబంధు రుణమాఫీ మంచి నీటి సౌకర్యం ఇలా నిరంతరం కార్యక్రమాలన్నీ సజావుగా నిర్వహించడం జరిగిందని తెలిపారు గ్రామాల్లో చూసినట్లయితే మంచినీటి కొరత విద్యుత్ కొరత కళ్ళకు కనిపించిన పట్టించుకోని అధికారులు వెంటనే ప్రభుత్వం స్పందించి ప్రజాక్షేమం కోసం ప్రజలకు ఎల్లవేళలా కృషి చేయాలని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో వికారాబాద్ జిల్లా మారుమూల ప్రాంతం మర్పల్లి మండలాన్ని కరువు మండల ప్రకటించి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామని తెలిపారు ప్రెస్ మీట్ కార్యక్రమంలో మాజీ మర్పల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ రమేష్ మిత్ర, డి అశోక్, మోహన్ రెడ్డి, పడమటి శ్రీనివాస్, సోహెల్ షరీఫ్, యాదయ్య,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు సీనియర్ నాయకులు పెద్దలు ప్రెస్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్నట్టు మర్పల్లి టౌన్ ప్రెసిడెంట్ గఫర్ తెలిపారు

# 2బి బార్ల లాటరీలో ఐదుగురు ఎంపిక




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, అక్టోబర్ 16:** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలోని అలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీల్లో ఐదు 2బి బార్ల కేటాయింపునకు శుక్రవారం లాటరీ ప్రక్రియ నిర్వహించారు. శామీర్‌పేట మండలం అంతాయిపల్లిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ మను చౌదరి సమక్షంలో ఈ ఎంపిక ప్రక్రియ చేపట్టారు.

అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఒక బార్‌కు టోకెన్ నంబర్ 175 కలిగిన శైలజ కాసులవధ ఎంపికయ్యారు. మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రెండు బార్లకు టోకెన్ నంబర్లు 106, 87 కలిగిన కురా జ్యోతి, సుంకరి సృజన్ కుమార్ ఎంపికయ్యారు. ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని మరో రెండు బార్లకు టోకెన్ నంబర్లు 180, 207 కలిగిన ముద్దన రాహుల్ గౌడ్, రూపాని శివకుమార్ ఎంపికైనట్లు అధికారులు వెల్లడించారు.మొత్తం ఐదు బార్లకు లాటరీ పద్ధతిలో అభ్యర్థులను ఎంపిక చేసినట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆర్. ప్రవీణ్ తెలిపారు. ఈ ప్రక్రియను అధికారుల సమక్షంలో నిర్వహించారు.

# ఎల్‌నినోపై అప్రమత్తంగా ఉండాలి

## తాగునీరు, వ్యవసాయం, విద్యుత్తుపై ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి

**మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, అక్టోబర్ 16:** ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల ఎల్‌నినో ప్రత్యేక అధికారి వికాస్‌రాజ్ ఆదేశించారు. శుక్రవారం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.



తాగునీటి కొరత తలెత్తకుండా అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. వర్షపాత పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని, పశువులకు పశు గ్రాసం, తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో నీటి సంరక్షణకు ప్రాధాన్యమివ్వాలని, విద్యుత్తు పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాల్లో తలెత్తే సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

ఈ సమావేశంలో మేడ్చల్--మల్కాజిగిరి కలెక్టర్ మను చౌదరి, వికారాబాద్ కలెక్టర్ దీపక్ తివారీ, రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి, టీజీపీసీడీఎల్ చైర్మన్ జితీష్ వి.పాటిల్, అదనపు కలెక్టర్లు ఫైజల్ అహ్మద్, ఉమాశంకర్ ప్రసాద్, డీఆర్వో మాలతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పూల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక

## తీరొక్క పూలతో బతుకమ్మల సందడి బతుకమ్మ పాటలతో కలెక్టరేట్ కోలాహలం

**మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, అక్టోబర్ 16:** బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక అన్నారు. ప్రకృతిలో లభించే గునుగు, తంగేడు, బంతి, చామంతి తదితర పూలతో బతుకమ్మలను పేర్చి, పండుగ అనంతరం వాటిని నీటిలో నిమజ్జనం చేయడం ప్రకృతితో మమేకమయ్యే సంప్రదాయమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు బతుకమ్మ పండుగ ప్రాధాన్యాన్ని చాటుతుందన్నారు.



శుక్రవారం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. చీఫ్ ప్లానింగ్, జిల్లా విద్యాశాఖ, జిల్లా సహకార శాఖ, ఐసీడీఎస్, డీఐఈవో, ఆర్ అండ్ బీ, జిల్లా సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.




రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, సంప్రదాయ పాటలు, నృత్యాలతో కలెక్టరేట్ ప్రాంగణం సందడిగా మారింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన వేడుకల్లో అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# తాడ్వాయి సర్పంచ్ ప్రవళిక అక్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించిన ములుగు జిల్లా

## బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 16 తాడువాయి**ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదని ఆయన మండిపడ్డారు

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజాప్రతినిధులపై అణచివేత ధోరణిని అవలంబిస్తోందని విమర్శించారు. సర్పంచ్ ప్రవళిక అరెస్ట్ విషయం తెలిసిన వెంటనే ఆయన సంబంధిత ఉన్నతాధికారులతో నేరుగా మాట్లాడి, ఆమెను తక్షణమే విడుదల చేయించారు.బి అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజల గొంతుకను అణచివేయాలని చూస్తే బి ఆర్ ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, ప్రజాప్రతినిధుల గౌరవం కోసం నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ అక్రమ అరెస్టుపై సమగ్ర విచారణ జరిపి సర్పంచ్ ప్రవళికకు న్యాయం చేయాలని లక్ష్మణ్ బాబు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు




Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com